TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు   తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 89 | శనివారం 16-11-2024 | పేజీలు : 5 | వెల :4/-

## తెలంగాణ.. కాంగ్రెస్ పార్టీకి ఏటిఎంగా మారింది: కిషన్ రెడ్డి



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మరోసారి ఫైరయ్యారు. మాజీ సిఎ కెసిఆర్ బాటలోనే.. రేవంత్‌రెడ్డి ప్రయాణిస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ల డిఎన్ఎ ఒక్కటేనని.. రెండు పార్టీలు డ్రామాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. మాటలు, విమర్శలతో రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్, బిఆర్ఎస్ లతో తెలంగాణకు ఒరిగిందేమి లేదని%ౌ% కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రం ఏటిఎంగా మారిందని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వ నిధులతోనే బస్తీ దావఖానాలు నడుస్తున్నాయని ఆయన చెప్పారు.శుక్రవారం పార్టీ ఆఫీస్ లో మీడియాతో మాట్లాడిన ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఆలయాలపై దాడులు జరుగుతుంటే.. ప్రభుత్వం, పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అదో ఔరంగ్ జేబ్ ఫ్యాన్ క్లబ్: అమిత్ షా



ముంబై: మహారాష్ట్రలోని మహా వికాస్ అఘాడి(ఎంవిఏ)ని 'ఔరంగ్ జేబ్ ఫ్యాన్ క్లబ్' అని కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. అంతేకాక వీర్ సావర్కర్, శివసేన వ్యవస్థాపకుడు బాల్ థాకరేను దమ్ముంటే ప్రశంసించాలని రాహుల్ గాంధీకి సవాలు విసిరారు. "ఉద్ధవ్ గారు, ఒకవేళ మీకు దమ్ముంటే వీర్ సావర్కర్, బాలాసాహెబ్ మీద రెండు మంచి మాటలు రాహులు గాంధీతో అనిపించండి" అన్నారు. మహారాష్ట్రలోని హింగోలిలో జరిగిన ర్యాలీలో ఆయన ప్రసంగిస్తూ ఈ విషయం చెప్పారు. నవంబర్ 20 మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగడానికి ముందు ఆయన ఈ విషయం చెప్పారు."రాహుల్ బాబా కాంగ్రెస్ పార్టీ కశ్మీర్ లో 370 ఆర్టికల్ తిరిగి తీసుకొస్తామని తీర్మానం చేసింది. జాగ్రత్తగా విను, నువ్వే కాదు%ౌ%నీ నాలుగో తరం కూడా తీసుకురాలేదు" అని షా తెలిపారు.

## మోదీ ప్రయాణించాల్సిన విమానంలో సాంకేతిక సమస్య ..



న్యూఢిల్లీ – ప్రధాని నరేంద్రమోదీ ప్రయాణించాల్సిన విమానంలో సాంకేతిక సమస్య ఏర్పడింది. ప్రధాని ప్రస్తుతం ఝూరండ్ పర్యటనలో ఉన్నారు. ప్రధాని ఇక్కడ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. తన ప్రచారం, ఇతర కార్యక్రమాలను ముగించుకొని ఢిల్లీకి తిరిగి వెళ్లేందుకు ఆయన విమానాశ్రయానికి చేరుకున్నారు.అయితే ఎయిర్ క్రాఫ్ట్‌లో సాంకేతిక సమస్య వచ్చినట్లు అధికారులు ఖగుర్తించారు. ప్రధాని ఇక్కడి దేవగఢ్ విమానాశ్రయం నుంచి ఢిల్లీ వెళ్లాల్సి ఉంది. విమానంలో సాంకేతిక సమస్య కారణంగా తిరుగు ప్రయాణం ఆలస్యమైంది. ఝూరండ్‌లో ఈ నెల 20న రెండో దశ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన ఈరోజు రెండు ర్యాలీల్లో పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి సభ్యులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల సభ్యులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం ప్రజాభవన్లో జరిగిన అధికారుల సమావేశంలో ఆయన స్పష్టం చేశారు.స్వయం సహాయక సంఘాల ఫెడరేషన్ల ద్వారా రాష్ట్రంలో పెద్ద ఎత్తున సోలార్ పవర్ ఉత్పత్తికి త్వరితగతన చర్యలు ప్రారంభించాలని



స్వయం సహాయక సంఘాల ఫెడరేషన్లకు అవసరమైన స్థలాలను సేకరించి వారికి లీజుకు ఇవ్వాలని తెలిపారు.సోలార్ పవర్ ఉత్పత్తికి అవసరమైన ఆర్థిక నిధులకు గాను బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేసి రుణాలు ఇప్పించే ఏర్పాటు చేయాలని తెలిపారు. రుణాల రీ పేమెంట్ లో స్వయం సహాయక సంఘాల సభ్యులు 99 శాతం ప్రగతిని కనబరుస్తున్నారని, వీరికి రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ఆసక్తిగా ఉన్నారని చెప్పారు.ఇటీవల బ్యాంకర్ల సమావేశంలోనూ స్వయం సహాయక సంఘాల సభ్యులు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు సోలార్ పవర్ ఉత్పత్తి ప్లాట్ల ఏర్పాటు, ఆర్టీసీకి బస్సుల సమకూర్చేటువంటి మరిన్ని పథకాలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురానున్నట్టు స్పష్టం చేశామని తెలిపారు.వారు కూడా విరివిగా రుణాలు అందించి ఆర్థికంగా ప్రోత్సాహం అందిస్తామని స్పష్టం చేసిన విషయాన్ని డిప్యూటీ సీఎం అధికారులకు వివరించారు. మహిళా సంఘాలకు ఆర్థిక చేయూతను ఇవ్వడం ద్వారా, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం ద్వారా సామాజిక మార్పు సాధించేందుకు అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.%స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా బలపడితే గ్రామీణ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం అయ్యేందుకు అవకాశం ఏర్పడుతుందని అధికారులకు డిప్యూటీ సీఎం వివరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు.సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్, %ాజుౄా% సీఈఓ దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, రెడ్కో వైస్ చైర్మన్,ఎండి వావిలాల అనీల తదితరులు పాల్గొన్నారు.

## హరీశ్, కేటీఆర్ ఒకే పార్టీలో ఉండరు : పీసీసీ చీఫ్ మహేశ్




హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీలో చేరికలపై టీపీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల చేరికలు ఉంటాయన్నారు. తమ పార్టీలో చేరేందుకు చాలామంది ఎమ్మెల్యేలు ఆసక్తితో తమకు అర్జీలు పెట్టుకున్నారని కానీ తామే తుది నిర్ణయం తీసుకోవడంలో సమాలోచనలు చేస్తున్నామని చెప్పారు.ఇవాళ మీడియాతో మాట్లాడిన ఆయన.. బీఆర్ఎస్‌లో హరీశ్‌రావు, కేటీఆర్‌కు పొసగడం లేదనే సమాచారం తమకు ఉందని, రాబోయే రోజుల్లో ఈ ఇద్దరు ఒకే పార్టీలో ఉండరని జోస్యం చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జీరో స్థానాలు సాధించాక

మిగతా 2లో

## వారిదంతా ఆర్థిక ఉగ్రవాదం .. ఆయన నిండా ముంచాడు:చంద్రబాబు

- -అవినీతి అక్రమాలతో రాష్ట్రాన్ని దెబ్బతీశారు
- -పెట్టుబడిదారుల్ని తరిమేశారు
- -సంపద సృష్టించే ప్రాజెక్టుల్ని అడ్డుకున్నారు
- -ఇప్పుడిప్పుడే అన్నింటినీ గాడిలో పెడుతున్నాం
- -మహిళలను కించపరిస్తే ఇక మీదట సహించం




వెలగపూడి :గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నాశనం చేసింది. అయిదేళ్లలో వినూత్న రీతిలో దోపిడీ చేశారు. అస్తవ్యస్థ ఆర్థిక నిర్వహణలో రాష్ట్ర పరిస్థితి వెనక్కి పోయింది. ఏపీని ఆయన నిండా ముంచాడు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టటమే మా పని అని సీఎం చంద్రబాబు అన్నారు. నాలుగో రోజు అసెంబ్లీ భేటీలో బడ్జెట్‌పై మాట్లాడుతూ.. ఏపీ జీవనాడి పోలవరం పనులు

మిగతా 2లో

## అధికారంలోకి వచ్చిన వెంటనే రేవంత్ సంగతి తేలుస్తాం- కేటీఆర్



హైదరాబాద్: తాము అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డిని ఏం చేయాలో తమకు తెలుసని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ఈరోజు కొడంగల్ తిరగబడ్డది%ౌ% రేపు తెలంగాణ తిరగబడుతుందని వ్యాఖ్యానించారు. ఎన్ని కేసులు పెట్టినా బీఆర్ఎస్ కార్యకర్తలు భయపడవద్దని ధైర్యం చెప్పారు. లగచర్ల ఘటనలో అరెస్టై సంగారెడ్డి జైల్లో ఉన్న వారితో ములాఖత్ అనంతరం ఆయన జైలు బయట మీడియాతో మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి రాజ్యాంగేతర శక్తిగా వహరిస్తున్నారని ఆరోపించారు. తిరుపతిరెడ్డి ఫోన్‌లో ఆదేశాలిస్తుంటే%ౌ% అధికారులు పాటిస్తున్నారన్నారు.కష్టపడి సాధించుకున్న తెలంగాణలో రేవంత్ రెడ్డి రాబందులా మారారని మండిపడ్డారు. గతంలో ఫార్మా కంపెనీలను విమర్శించిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు ఫార్మా కంపెనీలు కావాలని చెప్పడమే కాకుండా వేలాది ఎకరాలు కావాలంటున్నారని మండిపడ్డారు. ఇవాళ లగచర్లలో దుర్మార్గమైన పరిస్థితి నెలకొని ఉంది. కులగణనలో పాల్గొని వచ్చిన పంచాయతీ సెక్రటరీని కూడా అరెస్టు చేసి జైల్లో వేశారు. ఆ సంఘటనలో పాల్గొనలేదు.. అయినా తనను జైల్లో వేశారని ఆ యువకుడు చెబుతున్నాడు. ఇంకో యువకుడు వనపర్తిలో చదవుకుంటున్నాడు. ఈ ఘటన గురించి తెలుసుకుని మా ఇంటి వాళ్లు ఎలా ఉన్నారో అని వస్తే నన్ను కూడా తీసుకెళ్లారని చెప్పారు. 70 మందిని అరెస్టు చేసి రెండు డీసీఎంలలో తీసుకెళ్లారని చెప్పారని కేటీఆర్ తెలిపారు.ఓ ఐటీఐ విద్యార్థిని అరెస్ట్ చేయడం దారుణమన్నారు. కలెక్టర్ లగచర్లకు వచ్చినప్పుడు ఆందోళనలో పాల్గొన్నవారిలో కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఉన్నారని తెలిపారు. లగచర్ల ఘటనలో కాంగ్రెస్ కార్యకర్తలను వదిలేశారన్నారు. కేవలం బీఆర్ఎస్ కార్యకర్తలను మాత్రమే అరెస్ట్ చేశారని మండిపడ్డారు. తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఎద్దేవా చేశారు. ఈ ఘటనకు సీఎం కావాలనే

మిగతా 2లో

## ఆధిపత్యం కోసమే బిజెపి, బిఆర్ఎస్‌ల పోరు

- మంచి చేస్తున్నా ప్రభుత్వంపై విమర్శలు
- రైతులకు న్యాయం చేస్తున్నది మేమే

ఈ ఏడాది రికార్డ్ స్థాయిలో ధాన్యం పంట

- వడ్లు కొన్న అయిదు రోజులలోనే రైతుల ఖాతాలలో డబ్బు
- సన్న బియ్యంకు బోనస్ ఇస్తున్నాం
- కావాలనే విపక్షాల ప్రభుత్వ కార్యక్రమాలను అడ్డుకుంటున్నారు
- మీడియా సమావేశంలో మంత్రులు తుమ్మల, దుద్దిళ్ల

హైదరాబాద్ రాష్ట్రంలో ఆధిపత్యం కోసం బీఆర్ఎస్ , బీజేపీ లు రాజకీయం చేస్తున్నాయని ధ్వజమెత్తారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. సచివాలయంలో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ, కేంద్రం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారమే ధాన్యం కోనుగోలు కొనసాగుతోందని అన్నారు. అయినా బీజేపీ రైతులను ఆగం చేసేందుకు ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. ధాన్యం, పత్తి కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశామని పేర్కొన్నారు.





ప్రభుత్వం తప్పు చేసిందని నిరూపిస్తే.. సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉందని తెలిపారు.దేశంలోనే రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి సాధించామని పేర్కొన్నారు. 40 లక్షల ఎకరాల్లో రైతులు సన్న వడ్లను పండించారని తెలిపారు. 28 జిల్లాల్లో ధాన్యం కొనుగోళ్లు ఊపందుకున్నాయని అన్నారు. ఇప్పటి వరకు ఈ ఏడాది 9.5 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. రాష్ట్రంలో అధికారం కోల్పోయిన వారి ఇటీవల ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. కేబినెట్ సబ్ కమిటీ నివేదిక ఇచ్చిన వెంటనే రైతు భరోసా కూడా ఇస్తామని అన్నారు. రైతుల మధ్య చిచ్చుపెట్టి శునకానందం పొందకూడదని ప్రతిపక్షాలకు మంత్రి తుమ్మల కౌంటర్ ఇచ్చారు.కేటీఆర్.. కేసీఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమయిందన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తుందంటూ మండిపడ్డారు. ఆయన కార్యాలయంలో నేడు మీడియాతో మాట్లాడుతూ, ఇచ్చిన మాట ప్రకారం నిధుల కొరత ఉన్నా రైతు రుణమాఫీ చేశామన్నారు. సన్నవడ్లు పండించిన రైతులకు రూ. 500 బోనస్ ఇస్తున్నామన్నారు. ఇప్పటికి33 కోట్ల రూపాయిల బోనస్ ఇచ్చామన్నారు.

# వారిదంతా ఆర్థిక ఉగ్రవాదం .. ఆయన నిండా ముంచాడు

పూర్తి చేస్తే ఈ రాష్ట్రానికి కరువనేది రాదు. విద్యుత్ బకాయిలు పెట్టి ఓపెన్ మార్కెట్లో విద్యుత్తు కొనాలని చూశారు. 1.29 లక్షల కోట్ల నష్టంలోకి విద్యుత్ శాఖను నెట్టేశారు. భూములు లాక్కోవడానికి 22ఏ తీసుకొచ్చారు. సంపద సృష్టించే ప్రాజెక్టులు ఆపేశారు, పెట్టుబడులు పెట్టేవారిని తరిమేశారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు పారిపోయేందుకు సిద్ధంగా లేనని చెప్పాను. ఇప్పుడు భావితరాలకు మేలు చేసే కార్యక్రమాలకు శ్రీకారం చుడతాం' అని చంద్రబాబు అన్నారు.రాష్ట్ర విభజన సమయంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నామని సీఎం అన్నారు. 2014లో లోటు కరెంట్ ఉండేది. పలు విధానాలు తీసుకొచ్చి.. ఇప్పుడు మిగులు కరెంట్ పరిస్థితికి తెచ్చాం. రాష్ట్రంలో సరికొత్త ఆర్థిక వ్యవస్థకు శ్రీకారం చుట్టాం. అమరావతి రైతులు నమ్మకంతో భూములు ఇచ్చారు. 2019లోనూ మేం విజయం సాధించి ఉంటే.. 2021లోనే పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేది. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. గత ప్రభుత్వం జీవోలను కూడా ఆన్‌లైన్‌లో పెట్టలేదు. విభజన నష్టం కంటే.. గత ఐదేళ్లలోనే ఎక్కువ నష్టం జరిగింది' అని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని చంద్రబాబు అన్నారు.

గత ప్రభుత్వం ఆర్థిక ఉగ్రవాదాన్ని సృష్టించింది. ప్రజలు విశ్వసించి ఓటేస్తే%ౌ% దుర్మార్గంగా ప్రవర్తించారు. గత ప్రభుత్వం సంపద సృష్టించే ఒక్క పని కూడా చేయలేదు. పెట్టుబడులు పెట్టేందుకు వస్తే తరిమేశారు. రూ.131 కోట్లతో రుషికొండ ప్యాలెస్ నిర్మించారు. రుషికొండ ప్యాలెస్లు చూస్తే నాకే కళ్లు తిరుగుతున్నాయి. ప్రజాధనంతో ఇంత పెద్ద ప్యాలెస్ కడతారా? పర్యావరణాన్ని విధ్వంసం చేసి రుషికొండ ప్యాలెస్ కట్టారు. రూ. 700 కోట్లతో సర్వే రాళ్లపై బొమ్మలు చేశారు. సాక్షికి రూ.300 కోట్ల ప్రకటనలు ఇచ్చారు. రూ.500 కోట్లు ఖర్చు చేసి ఉంటే రోడ్లు బాగయ్యేవి. ఇప్పటి వరకు రూ.8.74,556 కోట్ల అప్పు తేలింది అని వివరించారు.పోలవరం డయాఫ్రం కొట్టుకుపోతే రెండేళ్లపాటు పట్టించుకోలేదు. వైకాపా ప్రభుత్వ విధానాలతో ఉద్యోగ అవకాశాలు కోల్పోయాం. తప్పుడు విధానాలతో విద్యుత్ కొన్నారు. ఈ సంస్థలను నష్టాల్లోకి నెట్టారు. గ్రామాల్లో ఉచితంగా లభించే ఇసుకపై వ్యాపారం చేసుకున్నారు. మద్యంపైనా ఇంతటా అవినీతి చేస్తారని మేం ఊహించలేదు. మద్యంపై రూ.25 వేల కోట్లు అప్పు తెచ్చారు. చెత్తపైనా పన్ను వేసి ప్రజలను అనేక ఇబ్బందులు పెట్టారు. ఏడేళ్లపాటు హింసా రాజకీయాలు, కక్షపూరిత కార్యక్రమాలు చేపట్టారు. ప్రత్యర్థిని దెబ్బతీసేందుదు అనేక పనులు చేశారు.

కన్నతల్లి శీలంపై హీనాతిహీన పోస్టులు పెట్టించారు. ఇక ఆడబిడ్డలను కించపరిచేలా పోస్టులు పెడితే ఉపేక్షించం. మహిళలను కించపరిచేలా కూటమి నేతలెవరూ పోస్టులు పెట్టరు.. పెట్టించబోరు. ఒక వేళ అదే జరిగితే చర్యలు కఠినంగా ఉంటాయని చంద్రబాబు హెచ్చరించారు.అవినీతి, అక్రమాలు చేసేందుకు కొందరు రాజకీయాల్లోకి వచ్చారు. కానీ నా జీవితంలో ఇలాంటి ఘన విజయాన్ని చూడలేదని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. 93 శాతం స్ట్రయిక్ రేట్‌తో గెలవడం ఒక చరిత్ర అని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, తనపై ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకున్నారని ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. రాష్ట్రంలో గాడి తప్పిన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. దేశంలోనే తెలంగాణ నెంబర్ .1గా ఉండటానికి కారణం టీడీపీ పార్టీనే అని సీఎం చంద్రబాబు అన్నారు.

# అధికారంలోకి వచ్చిన వెంటనే రేవంత్ సంగతి తేలుస్తాం- కేటీఆర్

రాజకీయ రంగు పులిమారన్నారు.తన పదవి ఐదేళ్లే ఉంటుందని రేవంత్ రెడ్డి గుర్తు పెట్టుకోవాలన్నారు. కొడంగల్‌ను అల్లుడి ఫార్మా కంపెనీకి రాసివ్వాలని సీఎం ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఎకరం రూ.60 లక్షల భూమిని రూ.10 లక్షలకే లాక్కునే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. పేదవాడి కన్నీళ్ల ఉసురు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులుతుందన్నారు. రేవంత్ రెడ్డికి చేతనైతే తమతో కొట్లాడాలి తప్ప అమాయకులతో కాదన్నారు.ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా రైతులు 9 నెలలగా పోరాటం చేస్తున్నారు. లగచర్ల, హకీంపేటతో పాటు మరో రెండు తండాల ఆడబిడ్డలు రోదిస్తున్నారు. కష్టపడి సాధించుకున్న తెలంగాణలో రేవంత్ రెడ్డి రాబందు మాదిరిగా వ్యవహరిస్తున్నారు. ఫార్మా కంపెనీలు కాలుష్యమని ఆయన ప్రచారం చేశారు. అదే ఫార్మాను కొడంగల్ తెస్తా.. 3 వేల ఎకరాలు రావాలని పేదల భూములు గంజుకుంటున్నారు. దీంతో స్థానిక రైతులు మర్లబడ్డారు. 9 నెలలుగా పోరాటం చేస్తున్నా ఎవరూ పట్టించుకోలేదు. అధికారుల ముందు నిరసన తెలిపితే దాడుల పేరిట అరెస్టులు చేసి జైల్లో వేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు.

దుద్యాల మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్ అనుచరులు కూడా ఈ దాడుల్లో పాల్గొన్నారు. వారి భూములు కూడా ఈ ఫార్మా విలేజ్‌లో పోతున్నాయి. రమేశ్, నర్సింహులు, రాములు అనే కాంగ్రెస్ కార్యకర్తలు కూడా దాడులు చేశారు. 70 మందిని తీసుకెళ్తే తిరుపతి రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ కార్యకర్తలను వదిలేశారట. బీఆర్ఎస్ వాళ్లు 21 మందిని రిమాండ్‌కు పంపి.. మిగతా వారిని ఇంటికి పంపించచారట. కేవలం బీఆర్ఎస్ వాళ్లనే మాత్రమే జైల్లో పెట్టాలని అనుముల తిరుపతి రెడ్డి ఆదేశాలు ఇచ్చారట. ఎలాంటి పదవి లేని తిరుపతి రెడ్డికి అధికారులు, పోలీసులు మోకరిల్లుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు.హైడ్రా, మూసీ సుందరీకరణ పేరుతో హైదరాబాద్ పేదల బతుకుల్లో నిప్పులు పోసి.. వారి కంటికి కునుకులేకుండా చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. గత ప్రభుత్వం హయాంలో ఫార్మా సిటీకి సేకరించిన భూమిని పక్కన పెట్టి ఫార్మా క్లస్టర్ల పేరుతో గిరిజనుల జీవితాల్లో భయాన్ని నింపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా భూములు మాకేనని ఎదిరించిన వారిని అక్రమ కేసులతో జైళ్లకు పంపుతున్నారని ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం ఎక్స్ వేదికగా 'పనిమంతుడు పందిరేస్తే-కుక్క తోక తగిలి కూలిపోయిందట' అంటూ చురకలు అంటించారు.

11 నెలల కాంగ్రెస్ పాలనలో సంక్షేమం మాయమైందని కేటీఆర్ అన్నారు. గురుకుల పాఠాశాలల ఆహార బిల్లులు, కిరాయిలు చెల్లించకపోవడంతో వాటికి తాళాలు వేస్తే గానీ.. 9 నెలలకు 3 నెలల బిల్లులు చెల్లించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ, వేదికల మీద మాత్రం నాణ్యత లేకుంటే జైలుకే అని బెదిరించడం విడ్డూరమన్నారు. 36 మంది విద్యార్థులు వివిధ కారణాలతో చనిపోయారని, వందలాది గురుకుల పాఠశాలలు, హాస్టల్ విద్యార్థులు రోడ్డెక్కుతున్నారన్నారు.

రాష్ట్రంలో అభివృద్ధి దూరమైందని, కాంగ్రెస్ తెచ్చిన మార్పును చూసి తెలంగాణ నివ్వెరపోతోందని కేటీఆర్ పేర్కొన్నారు. పత్తి, వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టక%ౌ% ఆందోళన చేసినా ప్రభుత్వంలో చలనం లేకపోవడంతో రైతన్నలు తక్కువ ధరకు అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 11 నెలల పాలనలో సంక్షేమం మాయమైందని, అభివృద్ధి దూరమైందని, కాంగ్రెస్ తెచ్చిన మార్పు చూసి తెలంగాణ నివ్వెరపోతోందన్నారు.

# హరీశ్, కేటీఆర్ ఒకే పార్టీలో ఉండరు : పీసీసీ చీఫ్ మహేశ్

ఇక ఆ పార్టీ మనుగడ సాధిస్తుందని తాను అనుకోవడం లేదన్నారు. వచ్చే ఎన్నికల నాటికి ఆ పార్టీ కనుమరుగై రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీనే ఉంటాయన్నారు. బీఆర్ఎస్ బీజేపీలో మెర్జ్ కావడమో? మెజార్టీ బీఆర్ఎస్ నాయకులు బీజేపీలో కలవడమో జరుగుతుందన్నారు. కేసీఆర్ ఎవరి ఒత్తిడితో బయటకు రావడం లేదని మహేశ్ గౌడ్ ప్రశ్నించారు. కేటీఆర్ తన రాజకీయాల కోసం ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్‌ను నిర్బంధించారని సంచలన ఆరోపణలు చేశారు.

కొత్త ఎమ్మెల్యేలు వచ్చినా.. పాతవారికే పదవులు

కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేలు చేరిన చోట్లలో కొత్త, పాత నేతల మధ్య కొంత ఇబ్బందులు ఉన్నమాట వాస్తవమేనని, వాటిని సెట్ రైట్ చేసుకుంటూ ముందుకు వెళ్తామని మహేశ్ గౌడ్ తెలిపారు. కొత్త ఎమ్మెల్యేలు పార్టీలోకి వచ్చి చేరినా పార్టీలో పదవులు, ప్రయార్టీ పాత కాంగ్రెస్ నేతలకే ఉంటుందన్నారు.

కొత్త ఎమ్మెల్యేల అనుచరులు పదవుల కోసం కొంచెం ఆగాలని సూచించారు. మంత్రివర్గ విస్తరణపై సంప్రదింపులు పూర్తయ్యాయన్నారు. రేపటి నుంచి జిల్లాల్లో తాను పర్యటించబోతున్నానని, కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకువెళ్తామని ప్రకటించారు.

బీఆర్ఎస్ నేతలకు సవాల్..

పదేళ్ల బీఆర్ఎస్ పాలన, తమ ఏడాది పాలనపై చర్చకు తాము సిద్ధమని బీఆర్ఎస్ నేతలకు పీసీసీ చీఫ్ సవాల్ విసిరారు. లగచర్లలో భూమిలేనివారు అధికారులపై దాడి చేశారని.. కేటీఆర్ తప్పు చేశా అని ఫీలవుతున్నాడని, ఫార్ములా వన్ ఇష్యూలో ఆయన చేసిన తప్పేంటో కేటీఆర్‌కు తెలుసని అన్నారు. అందువల్లే తాను జైలుకు పోతానని అంటున్నాడని పేర్కొన్నారు.

కేసీఆర్ ఫ్యామిలీని ఇంకా జైలుకు ఎందుకు పంపడం లేదని ప్రజలు అడుగుతున్నారని, కానీ చట్టప్రకారమే చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ప్రజలకు మంచి చేస్తుంటే జీర్ణించుకోలేక ప్రభుత్వం మీద బురద జల్లుతున్నారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు ఒకటేనని, ఒకరిని ఒకరు కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారని పీసీసీ చీఫ్ మండిపడ్డారు.

# టీచర్లపై అక్రమ కేసులు ఎత్తివేస్తాం -నారా లోకేష్

**-త్వరలోనే మెగా డీఎస్సీని ప్రకటిస్తాం**

**-అభ్యర్థుల వయోపరిమితి పెంచేందుకు చర్యలు**

**-9వ తరగతి నుంచే ఇంటర్ ఓరియెంటేషన్**

**-ఇంటర్ విద్యార్థులకు కనీసం పుస్తకాలు ఇవ్వలేదు**

**-స్కూళ్లల్లో ర్యాంకింగ్ మెకానిజం పెడ్తాం**

**-అసెంబ్లీలో మంత్రి నారా లోకేష్ ప్రకటన**



వెలగపూడి :వచ్చే విద్యా సంవత్సరం ఆరంభానికి ముందే డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేస్తామని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. న్యాయపరంగా చిక్కులు లేకుండా ప్రయత్నిస్తున్నామన్నారు. శాసనసభలో ఆయన టీచర్ల నియామకాలపై సభ్యుల అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ, గత అయిదేళ్లలో ఉద్యోగ నియమకాలు సున్నా అని విమర్శించారు. డీఎస్సీ ద్వారా ఒక్క పోస్టు భర్తీ చేయలేదని మండిపడ్డారు. టీడీపీ హయాంలో మొత్తంగా 15 సార్లు డీఎస్సీ నిర్వహించామని వెల్లడించారు. ప్రస్తుతం కూటమి సర్కార్ మెగా డీఎస్సీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోందన్నారు. ఇందుకు సంబంధించి అభ్యర్థులకు వయో పరిమితిని పెంచేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధితో ఉన్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ మోడల్ ఎడ్యుకేషన్‌లో ఉపాధ్యాయుల్ని భాగస్వామ్యం చేస్తామని లోకేశ్ తెలిపారు. ఇదే సమయంలో ఉపాధ్యాయులపై వైసీపీ హయాంలో పెట్టిన అక్రమ కేసులు ఎత్తేస్తామన్నారు.%ఏపీలో కార్పొరేట్ కాలేజీలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలను నడుపుతామని మంత్రి లోకేష్ అన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ, 20 నుంచి 30 కిలోమీటర్ల మధ్య డిగ్రీ కళాశాల ఉండాలనేది నిబంధన అని అన్నారు. ఇంటర్మీడియెట్ ఎడ్యుకేషన్, స్కూల్ ఎడ్యుకేషన్‌కు చాలా తేడా ఉంటుందని, గత ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్ కూడా ఇవ్వలేదని విమర్శించారు. టీచింగ్‌ను బలోపేతం చేసి విద్యార్థులను ఎస్సెస్ చేసి కొందరికి ఫోకస్‌గా చదువు చెబుతున్నామన్నారు. ఈ ఏడాది10 శాతం అడ్మిషన్లు పెరిగాయన్నారు. నారాయణ కాలేజీలతో పోటీ పడేలా ఇంటర్ కాలేజీలు నడుపుతామని చెప్పారు. 9 వ తరగతి నుంచి ఇంటర్ కోసం ఓరియంటేషన్ ట్రైనింగ్ చేయాలని చెప్పారు. స్కూల్‌లకు ర్యాంకింగ్ మెకానిజం పెడదామని భావిస్తున్నామని, డిసెంబర్ మొదటి వారంలో పీటీఎం నిర్వహిస్తున్నామని.. సభ్యులు కూడా పాల్గొనాలని మంత్రి లోకేష్ అన్నారు.

# అల్లెగ్రోతో 500 మందికి ఉపాధి

హైదరాబాద్: ఆటోమోటివ్, వి ద్యుత్ వాహనాల తయారీలో ఉపయోగించే మ్యా గ్నెటిక్, సెన్సర్లు, చిప్‌ల తయారీలో దిగ్గజ సంస్థ అల్లెగ్రో మైక్రోసిస్టమ్స్ హైదరాబాద్‌లో పరిశోధన, అభివృద్ధి (ఆర్‌అండ్‌డి) విభాగాన్ని ఏర్పాటు చేసేందుకు ముం దుకొచ్చిందని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. శుక్రవారం అల్లెగ్రో కం పెనీ ప్రతినిధులతో ఎంఓయూ పూర్తయిన అనంత రం సచివాలయంలో మీడియా సమావేశంలో ప్రసంగించారు. ఈ సంస్థ పరిశోధన కేంద్రం ఏర్పాటు వల్ల 500 మంది ప్ర తిభావంతులకు ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి తెలిపారు. తెలంగాణాలో ఉన్న పారిశ్రామిక అనుకూల వాతావరణానికి సంతృప్తి చెందినతర్వాత హైదరాబాద్‌ను ఎంచుకున్నట్లు అల్లెగ్రో యాజమాన్యం తెలపడం హర్షదాయకమన్నారు. అభివృద్ధి, పరిశోధన కేంద్రం ఏర్పాటులో ప్రభుత్వం అన్నివిధాలా సహకరిస్తుందని ఇచ్చారు. అ ల్లెగ్రో రాకతో రాష్ట్రంలో సెమీకండక్టర్ చిప్‌ల త యారీ పరిశ్రమకు ఊతం లభిస్తుందని మంత్రి పే ర్కొన్నారు. విద్యుత్ వాహనాల సిగ్నల్



డిజైన్, వెరిఫికేషన్, వ్యాలిడేషన్‌తో పాటు రోబోటిక్ ఆటోమేషన్‌లోనూ అల్లెగ్రా చిప్‌లను రూపొందిస్తుందని వె ల్లడించారు. బిఎండబ్ల్యు విద్యుత్తు కార్ల తయారీ సంస్థతో పాటు ఇవి రంగంలో బ్యాటరీల నిర్వహణ, పవర్ చిప్‌ల తయారీలో ఈ సంస్థ అగ్రగామిగా ఉందని శ్రీధర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లెగ్రో మై క్రోసిస్టమ్స్ సిఇఒ వినీత్ నర్గావాలా, సీనియర్ విపి సుమన్ నారాయణ్, మరో సీనియర్ విపి మ్యాక్స్ గ్లోవర్ పాల్గొన్నారు.

# 20 నుంచి కాళేశ్వరంపై విచారణ ?



హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు లోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ లపై జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్ విచారణ ఈ నెల 20 నుంచి తిరిగి ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. విచారణలో భాగంగా జస్టిస్ పీసీ ఘోష్ రెండు వారాల పాటు హైదరాబాద్ లోనే ఉంటారు. ఈ నెల 20 నుంచి ఐఏఎస్‌లు, మాజీ ఐఏఎస్ లకు క్రాస్ ఎగ్జామినేషన్ నిర్వహించనున్నారు. ఈ నెల 12 నుంచి క్రాస్ ఎగ్జామినేషన్ ప్రక్రియ చేపట్టాలని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిర్ణయించగా కమిషన్ గడువును ఈ నెల 13న పొడిగిస్తూ ప్రభుత్వం మెమోరాండం విడుదల చేసింది. జీవో కోసం 13 రోజులుగా ఎదురు చూస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. నీటి పారుదల శాఖ ఈఎన్సీలు, మాజీ ఈఎన్సీలు, చీఫ్ ఇంజినీర్లు, ఎస్ఈల క్రాస్ ఎగ్జామినేషన్ ఇప్పటికే పూర్తయింది. ఐఏఎస్/మాజీ ఐఏఎస్ లను విచారించిన అనంతరం మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ఇద్దరు మాజీ కీలక ప్రజా ప్రతినిధులను విచారణకు హాజరు కావాలని సమన్లు పంపనున్నారు.వారి విచారణకు అవసరమైన ఆధారాలను కమిషన్ ఇప్పటికే సేకరించింది. ఈ నెలాఖరులో కానీ, డిసెంబర్ మొదటి వారంలో కానీ వారిద్దరికీ సమన్లు పంపే అవకాశాలున్నాయి. కమిషన్ నివేదికను డిసెంబర్‌లో ఖరారు చేసి నెలాఖరు లోగా ప్రభుత్వానికి సమర్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో నాటి సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావుకు పీసీ ఘోష్ కమిషన్ సమన్లు పంపించనుందా? అనంతరం వీరిని విచారించనుందా? ప్రస్తుత పరిణామాలను పరిశీలిస్తే ఈ ప్రశ్నకు అవుననే సమాధానం వినిపిస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం అంశాలపై ఘోష్ కమిషన్ విచారణ ఈ నెల 20 నుంచి తిరిగి ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి ఈ నెల 12 నుంచే విచారణ ప్రారంభం కావాల్సి ఉన్నా కమిషన్ గడువు పొడిగిస్తూ ప్రభుత్వం నుంచి జీవో రాలేదు. ఇటీవల కమిషన్ గడువును మరో రెండు నెలల పాటు పొడిగిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. డిసెంబర్ ఆఖరు వరకు కాళేశ్వరంపై నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం జీవోలో పేర్కొంది. అయితే ప్రభుత్వం జీవో జారీ చేయడంలో జాప్యం కారణంగా విచారణ రెండు వారాల పాటు ఆలస్యమైంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఈఎన్సీలు, మాజీ ఈఎన్సీలు, ఎస్ఈలు, చీఫ్ ఇంజనీర్ల క్రాస్ ఎగ్జామినేషన్ ను ఇప్పటికే కమిషన్ పూర్తి చేసింది. ఇప్పుడు సుందిళ్ల, మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల నిర్మాణంలో అత్యంత కీలకంగా వ్యవహరించిన మాజీ ప్రజాప్రతినిధులకు సమన్లు పంపాలని కమిషన్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వ సమయంలో అత్యంత కీలకంగా వ్యవహరించిన ఇద్దరు ప్రజాప్రతినిధులకు సమన్లు జారీ చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. కీలక పాత్ర పోషించిన ఇద్దరు మాజీ కీలక ప్రజాప్రతినిధులను విచారణకు రావాలని సమన్లు పంపనుందని తెలుస్తోంది. అనంతరం వీరిని విచారించనుంది. వీరిని విచారించడానికి కావాల్సిన సాక్ష్యాధారాలను కమిషన్ ఇప్పటికే సేకరించినట్లు తెలుస్తోంది. డిసెంబర్ మొదటి వారంలో వీరిద్దరికి సమన్లు పంపే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. వీరి విచారణ తర్వాత డిసెంబర్ నెలాఖరులో ఫైనల్ రిపోర్టును ప్రభుత్వానికి సమర్పించాలని కమిషన్ భావిస్తున్నట్లు సమాచారం.కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అప్పటి సీఎం కేసీఆర్, హరీశ్ రావు కీలకంగా వ్యవహరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మొదటి టర్మ్ లో హరీశ్ రావు నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నారు. దీంతో ఆయన కాళేశ్వరం ప్రాజెక్ట్ డిజైన్, నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. అనేక సార్లు క్షేత్ర స్థాయికి వెళ్లి నిర్మాణాలను పరిశీలించారు. సెకండ్ టర్మ్‌లో ఆ శాఖను కేసీఆర్ తనవద్దే ఉంచుకున్నారు. కేసీఆర్, హరీశ్ రావు ఆదేశాల మేరకే తాము నడుచుకున్నామని ఇప్పటికే అధికారులు విచారణలో స్పష్టం చేశారు. అధికారులు చెప్పిన విషయాలు, కమిషన్ సేకరించిన వివరాల ఆధారంగా కేసీఆర్, హరీశ్ రావును కమిషన్ విచారించే అవకాశం ఉందని తెలుస్తోంది.

# గ్రూప్-3 పరీక్షలకు సర్వం సిద్ధం



రాష్ట్రంలో ఆది, సోమవారాల్లో (నవంబర్ 17,18) జరుగనున్న గ్రూప్3 పరీక్షల నిర్వహణకు తె లంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏ ర్పాట్లు పూర్తి చేసింది. పరీక్షలు ప కడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఇటీవల సిఎస్ శాంతికుమారి జి ల్లా కలెక్టర్లు, ఎస్‌పిలకు ఆదేశించి న విషయం తెలిసిందే. గ్రూప్ 3 పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను టిజిపిఎస్‌సి ఇటీవల వి డుదల చేసింది. రెండు సెషన్లలో ఈ పరీక్ష నిర్వహించనుండగా.. ఉదయం 10 గంటల నుంచి మ ధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్1, మధ్యాహ్నం 3 గంట ల నుంచి సాయంత్రం 5.30 గం టల వరకు పేపర్2 నిర్వహించనున్నారు. పరీక్ష మొదటి సెషన్‌కు ఉదయం 8.30 గంటల నుంచి, రెండో సెషన్‌కు మధ్యా హ్నం 1.30 గంటలలోపు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారు. ఉద యం సెషన్‌లో 9.30 గంటలకు, మధ్యాహ్నం సెషన్‌లో 2.30 గం టలకు గేట్లు మూసివేస్తారు. ఆ తర్వాత అభ్యర్థులు పరీక్షా కేంద్రా ల్లో ఎట్టిపరిస్థితుల్లో అనుమతించరు.అభ్యర్థులు టిజిపిఎస్‌సి వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న హాల్ టికెట్ కాపీని భద్రంగా పె ట్టుకోవాలని, తొలిరోజు పేపర్1 పరీక్షకు హాజరైన హాల్ టికెట్‌ను మిగతా పరీక్షలకు ఉపయోగించాలని కమిషన్ స్పష్టం చేసింది. ప్రశ్నపత్రాలు, హాల్ టికెట్లను ని యామక ప్రక్రియ ముగిసేవరకు భద్రంగా పెట్టుకోవాలని సూచించింది. రాష్ట్రంలో దాదా పు 1380 గ్రూప్-3 పోస్టులకు 5.36 లక్షల మందికి పైగా దరఖాస్తు చేసుకు న్న విషయం తెలిసిందే. హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకునే సమయంలో ఏమైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే పనిదినాలలో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు 040 23542185 లేదా 040 23542187 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని చేయాలి. దాంతో పాటు అభ్యర్థుల సౌకర్యార్థం టిజిపిఎస్‌సి జిల్లాల వారీగా హెల్ప్‌లైన్ నెంబర్లను విడుదల చేసింది. టిజిపిఎస్‌సి వెబ్‌సైట్‌లో జిల్లాల వారీగా హెల్ప్‌లైన్ నెంబర్లను చూడవచ్చు. గ్రూప్- 3 పరీక్షలో మొత్తం మూడు పేపర్లకు పరీక్షలు నిర్వహిస్తారు. ప్రతి పేపర్‌కు 150 మార్కులు ఉంటాయి. ఈ మూడు పేపర్లకు కలిపి 450 మార్కులు ఉంటాయి. నవంబర్ 17 నుంచి ప్రారంభమయ్యే పరీక్షలకు ఒక్కో పేపర్ రాసేందుకు రెండున్నర గంటల సమయం మాత్రమే ఉంటుంది. ఒక ప్రశ్నకు ఒక మార్కు చొప్పున మూడు పేపర్లకు 450 మార్కులు ఉంటాయి. ఈ పరీక్షలు మూడు భాషల్లో నిర్వహిస్తారు. తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ భాషల్లో పరీక్షలు ఉంటాయి.

## వరి ధాన్యం కొనుగోలు చేయకపోతే తీవ్రస్థాయిలో అందోళన



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 15 :**రైతులను ఇబ్బంది పెడితే ఊరుకునే ప్రసక్తే లేదని అధికారులు తక్షణ చర్యలు చేపట్టి, కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని ఆపకుండా చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో ఆందోళన పోరాటాలను తీవ్రతరం చేస్తామని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ హెచ్చరించారు. శుక్రవారం తన నివాసంలో ఆయన మాట్లాడారు. అందరికంటే ముందుగా అబ్దుల్లాపూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తే, రైతులను ఇబ్బంది పెట్టడం ఏంటన్నారు. రైతులంతా కలిసి రాస్తారోకో చేయాల్సి వచ్చింది అంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కోత పేరుతో రైస్ మిల్లర్లు, అధికారులు వేధిస్తే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలను చేపడతామన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ సర్కార్ రైతుని ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు.. ఇకనైనా తీరు మార్చుకోవాలని , లేనిపక్షంలో రైతుల పక్షాన ధర్నాలు రాస్తారోకోలు చేయాల్సి వస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల వద్ద వరి కొన్న వెంటనే ధాన్యాన్ని తరలించే బాధ్యత అధికారులు తీసుకోవాలన్నారు.. గతం లో చేసిన తప్పిదాలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు..సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణరెడ్డి, బాసర మాజీ ఎంపి పి విశ్వనాథ్ పటేల్, బిజెపి జిల్లా సభ్యత్వ నమోదు కోఆర్డినేటర్ సిరం సుష్మా రెడ్డి,తదితరులు ఉన్నారు.

## మాజీ సర్పంచ్ సున్నం సత్యంపై ఎస్సి ఎస్టీ కేసు నమోదు




**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 15 :**జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామానికి చెందిన సున్నం సత్యం పై అట్రాసిటీ కేసు నమోదు అయినట్లు మెట్ పల్లి డీఎస్పీ ఏ.రాములు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... వేముల కుర్తి గ్రామానికి చెందిన లక్ష్మీ అనే మహిళపై మాజీ సర్పంచ్ భర్త సున్నం సత్యం అసభ్యకర వ్యాఖ్యలు చేస్తూ తన ఇంటిపై దాడి చేశాడని లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మెట్ పల్లి డీఎస్పీ రాములు కేసు నమోదు చేశాడు. గురువారం వేముల కుర్తి గ్రామంలో విచారణ చేపట్టి సున్నం సత్యం పై అట్రాసిటీ కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఆయన తెలిపారు.ప్రస్తుతం లక్ష్మికి గాయాలు అవడంతో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి



**ములుగు ప్రతినిధి ( మన వెలుగు) నవంబర్ 15 :**ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మరియు ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ బడే నాగ జ్యోతి , మంగపేట మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ చొరవతో ములుగు జిల్లా మంగపేట మండలం బోర్ నర్సాపూర్ గ్రామనీకి సంగోజు రాజేందర్ కు రోడ్డు ప్రమాదంలో గాయపడిన ప్రవేట్ హాస్పిటల్ లో చికిత్స చేయించుకొని ఆర్థిక సమస్యలతో ముఖ్యమంత్రి సహాయ నిధికి (సీఎంఆర్ఎఫ్ ) దరఖాస్తు చేసుకున్న చెక్కును బోర్ నర్సాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు రావుల రమణ,పార్టీ నాయకులు, ముగల రమేష్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ ముగల రాము, యూత్ నాయకులు నిమ్మటి శ్రీనివాస్ గార్ల చేతుల మీదుగా సంగోజు రాజేందర్ (28,500)చెక్కును పంపిణి చేసారు.

## దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**ములుగు ప్రతినిధి ( మన వెలుగు) నవంబర్ 15 :**ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం గాంధీనగర్ గ్రామంలో మాలోత్ బాలు అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి దశ దిన కార్యక్రమంలో భూక్య జంపన్న పాల్గొని మాలోత్ బాలు గారి చిత్ర పటానికి పూలు సమర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు లకావత్ నరసింహ , వాంకుడోత్ రాజుగారు, మాలోత్ రవీందర్ గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్



**మెట్ పల్లి ( మన వెలుగు ) నవంబర్ 15 :**మెట్ పల్లి పట్టణానికి చెందిన పోతు అక్షయ్ మరియు బండి సాయిరాం నిజామాబాద్ రైల్వే స్టేషన్ వద్ద తక్కువ ధరకు గంజాయిని కొని మెట్ పల్లి పరిసర ప్రాంతాల్లో అధిక ధరలకు అమ్ముతున్నారని పక్క సమాచారంతో మెట్ పల్లి ఎస్ఐ చిరంజీవి మరియు పోలీసు సిబ్బంది ఇద్దరు నిందితులను పట్టుకొని వారి వద్ద నుండి గంజాయి రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు విచారణ అనంతరం ఎస్సై చిరంజీవి తెలిపారు ఈ సందర్భంగా సిఐ నిరంజన్ రెడ్డి మెట్ పల్లి మల్లాపూర్ ఇబ్రహీంపట్నం మండలాల్లోని గ్రామాలలో ఎవరైనా నిషేధిత మత్తు పదార్థాలను అమ్మినట్లు లేదా కొన్నట్లు దృష్టికి వస్తే పోలీసువారికి సమాచారం ఇవ్వాలని అట్టి నేరస్తులను పట్టుకుని కఠినంగా శిక్షిస్తామని సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు

## భూమిపుత్ర ఆదివాసి సంఘం ఆధ్వర్యంలో భగవాన్ బిర్షా ముండ 150 వ జయంతి వేడుక



**ములుగు ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 15 :**ములుగు జిల్లా నగూర్ వెంకటాపురం మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ మార్కెట్ గిడ్డంగి ప్రాంగణంలో తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం టి బిఏ ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో శ్రీ భగవాన్ బిర్సా ముండ 150 వ జయంతి ఉత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు ఈ ఉత్సవ వేడుకలో తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాల్గొని శ్రీ భగవాన్ బిర్సా ముండ గారి చిత్రపటానికి పూలమాల సమర్పించి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యంపై అలుపెరగని పోరాటం చేసిన మహావీరుడు ఆదివాసీల స్థితిగతులు ఆస్తిత్వం సంస్కృతి సాంప్రదాయాలు కాపాడడంలో భాగంగా ఆదివాసులను భారత్ దేశవ్యాప్తంగా చైతన్యపరిచిన నాయకుడు శ్రీ భగవాన్ బిర్సా ముండ వారి యొక్క సేవలు ఆదివాసీలు నేటికీ మరచిపోరని నేటి యువత శ్రీ భగవాన్ బిర్సా ముండ గారి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రస్తుతం ఆదివాసీల హక్కులు చట్టాల పరిరక్షణకై పాలక ప్రభుత్వాలపైన ఉద్యమించాలని ఆయన నేటి యువతకు పిలుపునిచ్చారు ఆదివాసి ఉద్యమాల్లో తొలితరం నాయకుడు శ్రీ బిర్ష ముండా అని ఆయన్ని ఆదివాసి ప్రజలు భగవంతుడుగా పూజిస్తారని ఆయన అన్నారు ఇలాంటి నాయకుల పోరాటపరితంగానే బ్రిటిష్ ప్రభుత్వం ఆదివాసులకు హక్కులు కల్పించడం జరిగిందని కానీ స్వాతంత్రం అనంతరం అనేక చట్టాలు రాజ్యాంగంలో పొందుపరిచినప్పటికీ ఆ చట్టాలు రాజ్యాంగానికి పరిమితం అయ్యాయి కానీ అమలుకు నోచుకోవడం లేదని అందుకు పాలక ప్రభుత్వాలు ఆదివాసీల పట్ల వివక్షత చూపుతూ ఆదివాసి చట్టాలను హక్కులను నిర్వీర్యం చేస్తూ ఆదివాసులను మోసం చేస్తున్నారని ఆయన అన్నారు ఇకనైనా యావత్ ఆదివాసి సమాజం పాలక ప్రభుత్వాల మోసాన్ని అన్యాయాన్ని గ్రహించి ఉద్యమించవలసినటువంటి అవసరం ఉందని ఆయన తెలియజేశారు ఈ సమావేశంలో వెంకటాపురం మండల అధ్యక్షులు తాటి లక్ష్మణరావు కార్యదర్శి కోరం ప్రసాద్ పూనం పవన్ కుమార్ పి సాయికుమార్ ఎం రవీందర్ ఎం నర్సింహులు మడప మహేష్ చెరుకుల భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన వంట కార్మికులను తొలగించకుండా అధికారులు చొరవ చూపాలి

### ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి



**ములుగు ప్రతినిధి ( మన వెలుగు) నవంబర్ 15 :**పాఠశాలలలో మధ్యాహ్న భోజన పథకం ద్వారా, వంటలు చేస్తున్న వంట కార్మికులను, వివిధ సాకులు చెబుతూ తొలగించే ప్రయత్నాలు, అధికారులు నిరోధించాలని, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జంపాల రవీందర్ గారు ప్రకటనలో కోరారు,గత 22, సంవత్సరాలుగా ఎలాంటి ఆధాయం ఉన్నా, లేకపోయినా, భవిష్యత్తు ఉంటుంది అనే ఆలోచన తో, ఇన్నాళ్లు వంటలు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తూ, పెట్టిన కోడిగుడ్ల పెట్టుబడి బిల్లులు పదినెలలు గా పెండింగ్లో ఉన్నవి అన్నారు, అదీకాక కోడిగుడ్డుకు ప్రభుత్వం రూ 5/-లు చెల్లిస్తుంటే మార్కెట్లో రూ 7/-కు లబిస్తుంది మరి రెండు రూపాయలు నష్టం ఎవరు భరించాలి , వేతనాలు, నెలల తరబడి పెండింగ్లో ఉన్నా, వంటలు చేస్తున్న వంట కార్మికులను, వేతనాలు పెరుగుతున్న సమయం లో ,చేయని తప్పులు చేస్తున్నట్లు ఆరోపణలను చేస్తూ, గ్రామాలలలో, రాజకీయ, ఇతరత్రా కారణాల వల్ల,,, మరియు కొందరు అధికారులు కూడా, వారికి అనుకూలంగా లేరనే సాకులతో ,అవసరమైతే, విద్యార్థులతో, మరియు పేరేంట్స్ తో ఫిర్యాదులు చేపిస్తూ ,తొలగించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు ఎంతవరకు సమంజసం అన్నారు, అందుకే వంట కార్మికుల సర్వీసు ధ్రుష్ట్యా, వారి భవిష్యత్తు ధ్రుష్ట్యా, కార్మికులను తొలగించకూడదు అన్నారు, ఇప్పటికే కొన్ని పాఠశాలల్లో, ఈ కార్యక్రమానికి పూనుకున్న అధికారులు స్పందించి ,ఏ ఒక్క వంట కార్మికరాలును తొలగించ కూడదని కోరారు.అలాగే జరిగితే జిల్లాలోని అన్ని పాఠశాలల వంట కార్మికులు పోరాటాలకు సన్నద్ధం కావలసి ఉంటుంది అన్నారు.

## గిరిజనుల సంక్షేమ కోసం స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న మహా వ్యక్తి బిర్సా ముండా



### నేటి యువత పోరాట యోధుల కళలను నెరవేర్చాలి

### ఆదివాసీల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా.

**ములుగు ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 15 :**ఆదివాసీల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా అని, గిరిజనుల సంక్షేమం కోసం దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన మహా వ్యక్తి అని మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్,జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్, ట్రై కార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ అన్నారు. శుక్రవారం ములుగు మండలంలోని జాకారం గ్రామంలో గల వైటీసీ కేంద్రంలో జన్ జాతీయ గౌరవ్ దివస్ దినోత్సవం, బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్, ట్రై కార్ చైర్మన్ బెల్లయ్య నాయక్,రాష్ట్ర ఎస్టీ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ, శరత్, అదనపు కార్యదర్శి జ్ఞానేష్ భారతి %×ూూ%, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఐ టి డి ఏ పి ఓ చిత్రమిశ్ర, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, డైరెక్టర్ భాస్కర్, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ భనోత్ రవి చందర్ లతో కలసి ఆదివాసీల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా చిత్ర పటానికి పులమల లువేసి ఘనంగా నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ భూమి, నీటి కోసం పోరాటం చేయడమే కాకుండా భూమి శిస్తును వ్యతిరేకిస్తూ గిరిజన జాతి అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేశారని, ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని కేంద్ర ప్రభుత్వం జాతీయ యువ దినోత్సవం నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమ కోసం 78 వేల 600 కోట్ల నిధులను కేటాయించిందని, ఆ నిధులతో గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వివరించారు. 1875 నవంబర్ 15వ తేదీన జన్మించిన బిర్సా ముండా చిన్నతనంలోనే బ్రిటిష్ వారిలో వణుకు పుట్టించారని, గిరిజనులలో మన సంస్కృతి మన విధానం అనే నినాదాలు ఇచ్చిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. గిరిజనుల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 360 కోట్లు కేటాయించిందని అన్నారు.గిరిజనుల సంక్షేమ కోసం హక్కుల సాధన కోసం పోరాటాలు చేసే గొప్ప వ్యక్తులు నేటికీ ఉన్నారని అన్నారు. ములుగు లో ఏర్పాటు చేసిన జాతీయ గిరిజన విశ్వవిద్యాలయంలో గిరిజనులకు 8 శాతం సీట్లు కేటాయించాలని ఎంపీ బలరాం నాయక్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. నేటి తరం యువత స్వాతంత్ర సమరయోధుల కలలను నెరవేర్చాలని, కేంద్ర ప్రభుత్వం జాతీయ దివాస్ దినోత్సవం ములుగు జిల్లాలో నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. దేశంలోని 12 కోట్ల జనాభా కలిగిన ఆదివాసి గిరిజనుల సంక్షేమం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, పట్టణాలకు ఆమడ దూరంలో ఉన్న గిరిజన గ్రామాలలో సంక్షేమమే ధ్యేయంగా పెట్టుకొని ముందుకు పోతున్నారని అన్నారు.జాతీయ ఎస్టీ కమిషన్ చేపడుతున్న పనులను గిరిజనులు పూర్తిస్థాయిలో తెలుసుకోవాలని, గిరిజనుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం హైదరాబాదులో ఎస్సీ ఎస్టీ జాతీయ కార్యాలయం ఏర్పాటు చేశారని అన్నారు. దేశంలో ఉన్న ఆదివాసి తెగలు గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని బిర్సా ముండా జయంతి సందర్భంగా ఉత్సవాలు చేయడం చాలా గర్వంగా ఉందన్నారు. ఎస్టీ కమిషన్ పై ఇప్పటివరకు గిరిజనులకు సరైన అవగాహన లేదని స్థానిక అధికారులు యువకులు, గిరిజనులకు జాతీయ ఎస్టీ కమిషన్ ప్రయోజనాలు గిరిజనులకు ఎలాంటి న్యాయాలు చేకూరుస్తుంది అనే అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలన్నారు.గిరిజనులకు పరిపాలనలో, వారి హక్కులను పొందడంలో ఎలాంటి అవాంతరాలు తలెత్తినా వెంటనే ఎస్టీ కమిషన్ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమము లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, డి డి పోచం, పెస కోఆర్డినేటర్ ప్రభాకర్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఆదివాసీ సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు, విద్యార్థి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గామ రక్షకుడైన కోట్ల ఆంజనేయస్వామి ఆలయంలో ఘనంగా కార్తీక పౌర్ణమి లక్ష దీపోత్సవం







### మహా రుద్రుడికి రుద్రాభిషేకం 20వేల బిల్వ పుష్పార్చనలు

### పౌర్ణమి వెన్నెల వెలుగుల్లో భక్తులు వెలిగించిన దివ్వల కాంతులు

### శివ పంచాక్షరి నామస్మరణతో పరవశించిన మాజీ సిడిసి చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి దంపతులు

### శివారాధనలో పులకించిన శివదీక్ష భక్త బృందం

**వనపర్తి ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 15 :**కార్తీక మాసం దీపం వెలుతురు కోసం ఈ సృష్టిలోని అనేక చరాచర జీవులు ఎదురుచూస్తాయని కోట్ల ఆంజనేయ స్వామి అర్చకులు రామారావు అన్నారు. ఆధ్యాత్మికంగా ప్రతి పౌర్ణమికి విశిష్ట ప్రాధాన్యం ఉంటుందని అందులోనూ కృత్తిక నక్షత్రం కలిగిన్న మాస పౌర్ణమిని కార్తీకమాసంగా పేర్కొంటారన్నారు. మహా మండలం శివదీక్ష తీసుకున్న కోట్ల ఆంజనేయ శివ భక్త బృందం ఆధ్వర్యంలో శుక్రవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని కోట్ల ఆంజనేయస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి పూజా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందు ముక్కులవాడైన విఘ్నేశ్వరునికి ఆదిదేవుడైన రామలింగేశ్వర స్వామికి శివదీక్ష స్వాములు భక్తజనులతో కలసి పంచామృతాలతో మహా రుద్రాభిషేకం 20వేల బిల్వ పుష్పార్చనలు చేశారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా మాజీ సి డి సి చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి దంపతులు పాల్గొన్నారు. అర్చకుల శివ అష్టోత్తర శతనామావళి మంత్రోచ్చరణతో జరిగిన పూజా కార్యక్రమం భక్తి భావంతో భక్తజనుల మనసులు పులకింపజేశాయి. మొట్టమొదటి గ్రామ రక్షకుడైన కోట్ల ఆంజనేయ స్వామికి అభిషేక అనంతరం భక్తులు ఆకులతో అర్చనలు చేస్తూ పూలతో అలంకరించి పూజలు చేసి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. అగ్నికి ప్రతిరూపంగా ఆలయంలో భక్తులు దీపాలు వెలిగిస్తూ కార్తీక పౌర్ణమి దీపోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోట్ల ఆంజనేయస్వామి ఆలయ అర్చకులు రామారావు మాట్లాడుతూ పూర్వం రోజుల్లో పూజా కార్యక్రమం అనంతరం భక్తులు యువతీ యువకులు కార్తీక పౌర్ణమి వెన్నెల వెలుగుల్లో ఆటలు ఆడి పాటలు పాడే వారన్ని , ఆటపాటలు ముగిసిన పిదప కాచిన పాలు కార్తీక పౌర్ణమి చంద్రుని తాకిన పాలను సేవించే వారని తెలిపారు. కార్తీక పౌర్ణమి వెన్నెల కిరణాల్లో చంద్రుడు అమృతాన్ని వర్షిస్తాడు కావున ఆరుబయట పండు వెన్నెల కిరణాలో పాలు కాచి అమ్మవారికి నివేదన చేసి లలిత నామ స్తోత్రం పారాయణం చేస్తే మంకీ ఫలితం లభిస్తుందని పెద్దల విశ్వాసంగా పేర్కొన్నారు. కార్తీక పౌర్ణమికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్ని.. ఈ సమయంలో శ్రీ మహా విష్ణువు యోగ నిద్ర నుంచి మేల్కొంటాడని పురాణాల ద్వారా తెలుస్తుందని తెలిపారు. పురాణాల ప్రకారం ఈ పవిత్రమైన రోజున పరమేశ్వరుడు త్రిపురాసురుడు అనే రాక్షసుడిని మట్టుబెట్టాడని.. అందుకే ఈ పూర్ణిమను త్రిపురి పూర్ణిమ అని పిలుస్తారఅన్నారు. కార్తీక మాసంలో గంగానదిలో పవిత్ర స్నానం చేయడం వల్ల శుభ ఫలితాలొస్తాయని చాలా మంది నమ్ముతారని తెలిపారు. ఈ పవిత్రమైన రోజున శివయ్యకు ప్రత్యేక పూజలు చేసి సంధ్యా సమయంలో తులసి చెట్టు , రావి చెట్టు, శివయ్య సన్నిధి ఆలయ పరిశ్రమలు దీపారాధన చేయాలన్నారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులు స్వామివారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించే తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మహా మండల శివదీక్ష శివ స్వాములు చికెన్ సెంటర్ శేఖర్ రెడ్డి , దాసరి సురేష్ , దాసరి శివ , సురేష్ రెడ్డి , శ్రీధర్ , రాజు , అయ్యప్ప దీక్ష స్వీకరించిన స్వాములు , ఆలయ కమిటీ సభ్యులు జనార్దన్ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి , మందడి సుదర్శన్ , శివ , యాదయ్య, మహిళలు , శివ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పుస్తక ఆవిష్కరణలో ఎక్స్పర్ట్ లెక్చరర్





**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 15 :** గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్మల్ జిల్లా బాసర రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ ఆర్ జి కే యు టి ఇంచార్జ్ ఉపకులాపతి. గోవర్ధన్ సహకారం గ్రంథాలయ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు అనే అంశంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ బద్విని ఎంఎల్ఐ, ఎస్సై, పీహెచ్డీ, అత్యుత్తమైన ప్రవ సంఘాన్ని అధ్యాపకులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రంథాలయ నిర్వహణలో ఆధునిక సాంకేతిక పాత్ర ఆన్లైన్ విధానాలు, డిజిటల్ గ్రంథాలయ ప్రాముఖ్యత, పర్సనల్ డెవలప్మెంట్ అండ్ స్కిల్ బిల్డింగ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ చేతులమీదుగా, ఆర్ టి డి ప్రొఫెసర్ అడ్మిని ఎస్వీ యూనివర్సిటీ మాజీ డైరెక్టర్ ఐఐటి ఢిల్లీ డాక్టర్ మురళీధర్సన్ ఆధ్వర్యంలో గ్రంథాలయ అధికారి డాక్టర్ కే అరుణ జ్యోతి రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించే ఆమెను ప్రవేశాలను అభినందించారు

# జిల్లాలో గ్రూప్ -3 పరీక్షల సంధార్బంగా పటిష్టమైన బందోబస్తు

### జిల్లా ఇన్చార్జి ఎస్పీ అఖిల్ మహాజన్

### జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరీక్ష కేంద్రాల దగ్గర సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (సెక్షన్ 144 ) అమలు

**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 15 :**జిల్లాలో ఈ నెల 17, 18వ తేదీలలో జరుగనున్న గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది అని జిల్లా ఇన్చార్జి ఎస్పీ శ్రీ అఖిల్ మహజన్ తెలియజేయడం జరిగింది. అందుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ గారు మరియు జగిత్యాల డి.ఎస్పీ రఘు చందర్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది. గ్రూప్-3 సర్వీసెస్ పరీక్షల కోసం జిల్లాలో 34 పరీక్షా కేంద్రాలు నామినేట్ చేయబడ్డాయి. జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో , జగిత్యాల రూరల్ పరిధిలో (03) మల్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో (01) కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో (02) మరియు కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో (08) ఉన్నాయి. ఈ నేపథ్యంలో జగిత్యాల టౌన్ పీఎస్, జగిత్యాల రూరల్ పీఎస్, మల్యాల పీఎస్, కొడిమ్యాల పీఎస్, కోరుట్ల టౌన్ పీఎస్ లలో పటిష్టమైన బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగింది.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు చేయడం జరుగుతుంది. కావున పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎవరు కూడ గుమికుడి ఉండవద్దు. జిరాక్స్ సెంటర్,ఇతర దుకాణాలు మూసి ఉంచాలి. ప్రశ్నపత్రాల లీకేజీలు, మాల్ ప్రాక్టీస్ వంటి వాటికి ఆస్కారం లేకుండా , పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవడం జరిగింది అని ఎస్పీ గారు తెలిపినారు. మొత్తం జిల్లాలో (220) మంది పోలీస్ అధికారులతో భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది. అందులో (7) సిఐ అదికారులు, (37) మంది ఎస్ఐ అధికారులు, (67) మంది ఏఎస్ఐ/హెచ్సి అధికారులు, (76) మంది పోలీస్ కానిస్టేబుల్ అధికారులు మరియు (34) హోం గార్డ్ అధికారులు ఇట్టి బందోబస్త్ లో పాల్గొంటారు అని ఎస్పీ గారు తెలిపినారు.గ్రూప్-3 సర్వీసెస్



పరీక్షలు రాసే అభ్యర్థులు పరీక్షలకు సంబం ధించిన నియమ, నిబంధనలు పాటించి అధికారులకు సహకరించాలని, పరీక్ష కేంద్రాలకు చేరుకొనే సమయంలో అభ్యర్థులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లు అయితే ఆయా పరిధిలోని పోలీస్ అధికారులకు , డయల్ 100 కు గాని సంప్రదించాలని ఎస్పీ తెలియజేయడం జరిగింది.


# బాసర పుణ్య స్థానాలకు పోటీ ఇచ్చిన భక్తులు



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 15 :**కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని శుక్రవారం బాసరలోని గోదావరి నది వద్ద పుణ్య స్థానాలు చేసేందుకు భక్తులు పోటెత్తారు. తెలుగు రాష్ట్రాలతో పాటుమహారాష్ట్ర నుంచి వచ్చిన భక్తులు తెల్లవారుజాము నుంచే గోదావరి నదిలో పుణ్య స్థానాలు చేసి కార్తిక దీపాలు వదులుతున్నారు అనంతరం సరస్వతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆదే అధికారులు తెలిపారు. ఈరోజు సాయంత్రం అమ్మవారిని పల్లకిలో ఊరేగింపు చేయడం జరిగింది ఎమ్మెల్యే రామారావు కోటేడ్ కూడా పాల్గొన్నారు

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్

### ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 15 :**రుణమాఫీ పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసిందని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం మహారాష్ట్రలోని నాయాగావ్ అసెంబ్లీ పరిధిలో గల పాలస్ గావ్ తాండ, కల్గావ్, సవర్గావ్, తో పాటు పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచార పర్వాన్ని చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎకరానికి 15 వేల రూపాయలు రైతు భరోసా ఇస్తామన్న ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సహాయం అందించకుండా జాప్యం చేయడం మోసమేనన్నారు.. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని తరలించకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారని, రైతులు రాస్తారోకో చేస్తుంటే కాంగ్రెస్ సర్కార్ పట్టించుకోవడం లేదన్నారు. అబద్ధాలు మాయమాటలతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందని, మహారాష్ట్ర ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ పార్టీ మాటలను ప్రజలు నమ్మవద్దని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యమని, మహారాష్ట్రలో బిజెపి ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు.. ప్రచార కార్యక్రమంలో మహారాష్ట్ర బిజెపి నేతలతో పాటు. స్థానిక బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

# శ్రీ అరవిందుల తత్త దర్శనం!

సాధన త్రికరణ శుద్ధిగా వుంటే యోగమార్గంలో ఫలితం నూరు శాతం లభిస్తుంది. 1926లో ఇవాల్టి (24 నవంబర్) రోజున రాత్రి 8 గంటల వేళ శ్రీకృష్ణుడు నేరుగా నడిచి వచ్చి శ్రీ అరవిందుని హృదయంలోకి ప్రవేశించాడు. ఆయన తుదిశ్వాస విడిచేవరకు పరమాత్మ అక్కడే నివాసమున్నాడు. ప్రతి సంవత్సరం '24 నవంబరు'ను శ్రీ అరవిందాశ్రమం వారు 'సిద్ధిదినం'గా పాటిస్తారు. నిజానికి ఈ రోజును 'శ్రీకృష్ణారవింద సంయోగ దినం'గా భావించాలి. శ్రీ అరవిందులకు 1908 ప్రాంతంలో విష్ణు భాస్కర లేలే అనే యోగి పుంగవునితో పరిచయమైంది. లేలే మహాశయుడు తనకు హఠయోగం నేర్పాడు. ధ్యానమార్గాన్ని చూపాడు. 'ధ్యానం వేళ ఆలోచనలేవీ పెట్టుకోవద్దు. నీ మెదడును నువు బయటి పదా ర్థం వలె చూస్తూ ఉండు. మెదడులోకి ఆలోచనలు ఒకటొకటిగా వస్తుంటవి. అవి నీ అంతర్నేత్రానికి కనపడుతూ వుంటాయి. వచ్చిన ఆలోచనలను వచ్చినట్టుగా బయటకు పారద్రోలు. తదుపరి నీ మేధ నిశ్చలమవుతుంది' అన్నది ఆ గురువు ఉద్బోధ. శ్రీ అరవిందులు అక్షరాలా దీనిని అమలు జరిపారు. ధ్యానం మొదలుపెట్టిన మూడోరోజే తథాగతుడు ప్రవచించిన నిర్వాణస్థాయికి శ్రీ అరవిందులు చేరుకొన్నారు. అలీపూర్ కుట్రకేసులో విచారణ ఖైదీగా ఆయన కారాగారవాసం అనుభవించారు. అక్కడ వారికేమీ పనిలేదు. విష్ణు భాస్కర లేలే ఉపదేశించిన మార్గంలో పూర్తిస్థాయిలో సాధన చేశారు. గీతాధ్యయనమూ చేశారు. కారాగారంలో ఆయనకు 'శ్రీకృష్ణ దర్శనం' లభించింది. ఆయనకు తోటి ఖైదీలు, పోలీసులు, జైలరు, తనకు అనుకూలంగా-ప్రతికూలంగా కేసును వాదిస్తున్న ప్రతి ఒక్కరూ శ్రీకృష్ణునివలెనే కనపడసాగారు. తన పక్షాన తాను ఒక్క వాక్యమైనా మాట్లాడలేదు. న్యాయమూర్తి శ్రీ అరవిందుని నిరపరాధిగా విడుదల చేశారు. ఈ అనుభవంతో ఆయన జీవితలక్ష్యమే మారిపోయింది. అరవిందుని



కార్యరంగం స్వాతంత్ర్య పోరాటం నుండి ఆధ్యాత్మిక రంగానికి మారింది. 'మన్ను తిన్నాడని' బాలకృష్ణునిపై అభియోగం. 'తినలే'దన్నాడు కన్నయ్య. 'నోరు తెరువు చూస్తా' అన్నది యశోద. ఆ చిన్నినోట్లో పద్నాలుగు భువనాలు ఆమెకు దర్శనమిచ్చాయి. శ్రీ అరవిందులు తన ధ్యానసాధనలో వీటినే దర్శించారు. అక్కడి వాతావరణ పరిస్థితులు, జీవుల స్థితిగతులను అన్నిటినీ ఆయన ఆంగ్లభాషలో రచించిన 'సావిత్రి' మహాకావ్యంలో మనం చదువవచ్చు. 'మహాభారతం'లోని 'సావిత్రి-సత్యవంతుల' కథ అంతా ఆయనకు దృశ్యకావ్యంలా దర్శనమిచ్చింది. సృష్టి, స్థితి, లయలకు చెందిన సరంజామా మొత్తం వారికి ఆ కథలో గోచరించింది. ఈ భూమిపై నివసించే జీవజాల మంతటికీ ఉత్కృష్ట ప్రాణి మానవుడేనని మనందరి విశ్వాసం. శ్రీ అరవిందుల దృష్టిలో మనం అధమశ్రేణి మానవులం. ఉత్కృష్ట మానవుడింకా ఉద్భవింపవలసే వున్నది. మన దేహంలోని జీవాత్మ.. పరమాత్మ స్వరూపమే అని మనలో కొందరం భావిస్తున్నాం. ఉత్కృష్ట మానవుడు ఈ భావనను నిరంతరమూ అనుభవిస్తుంటాడు. ఈ అనుభవానికి సంబంధించిన అనుభూతికి మినహాయింపులు ఉండవు. భూలోకంలోని మానవులందరూ స్వర్లోక జీవులకువలె తాము పరమాత్మ అంశ అన్న నిరంతర స్పృహతో జీవిస్తుంటారన్న మాట. 'అతిమానస అవతరణం' ద్వారా ఈ ప్రక్రియ సాధ్యమవుతు ందని శ్రీ అరవిందులు చెప్పి వున్నారు. దానికోసం వారు తమ తపస్సు మొత్తాన్ని ధారపోశారు. మనం చేసే ప్రతి పనినీ భగవం తుడు మన ఎదురుగా నిల్చొని చూస్తున్నాడన్న భావనతో చేస్తే చాలు,'అతి మానసఅవతరణం' సాకారమై భువి దివిగా మారిపోతుంది.

# రాశిఫలాలు




**మేషం**
ఇతరులకు ఇబ్బందిని కలుగజేసే పనులను మానుకోవాల్సి వస్తుంది. వృత్తిలో ఇబ్బందులను అధిగమిస్తారు. మీరుచేసే ప్రతి పనిలో వ్యతిరేక ఫలితాలు కలుగకుండా జాగ్రత్త అవసరం. నూతనకార్యాలు ప్రారంభించకుండా ఉంటే మంచిది. ధైర్యసాహసాలతో నూతనకార్యాలు ప్రారంభిస్తారు.

**వృషభం**
విందులు, వినోదాలకు దూరంగా ఉండటం మంచిది. ఆకస్మిక ధననష్టం కలిగే అవకాశం ఉంది. మానసిక ఆందోళనతో ఉంటారు. కుటుంబంలో మార్పును కోరుకుంటారు. ప్రతి చిన్న విషయంలో ఆటంకాలు ఎదురవుతాయి. ఆరోగ్యం గురించి ప్రత్యేక శ్రద్ధ అవసరం.

**మిథునం**
కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. సహనం వహించడం అన్నివిధాలా మేలు. బంధు, మిత్రులతో విరోధం ఏర్పడకుండా జాగ్రత్తపడటం మంచిది. అనవసర ధనవ్యయంతో రుణప్రయత్నాలు చేయాల్సి వస్తుంది. అనారోగ్య బాధలకు ఔషధసేవ అవసరం.

**కర్కాటకం**
కుటుంబంలో చిన్నచిన్న గొడవలు వచ్చే అవకాశం ఉంది. పరిస్థితిని మీ అదుపులో ఉంచుకోవాలి. ప్రయాణాల్లో అప్రమత్తత అవసరం. ఆర్థిక ఇబ్బందులను అధిగమించడానికి రుణప్రయత్నాలు చేస్తారు. బంధు, మిత్రుల సహాయ సహకారాలు ఆలస్యంగా లభిస్తాయి.

**సింహం**
మనోధైర్యాన్ని కోల్పోకుండా జాగ్రత్త వహించడం అవసరం. నూతనకార్యాలకు ఆటంకాలు ఏర్పడతాయి. కోపాన్ని తగ్గించుకుంటే మంచిది. కఠిన సంభాషణవల్ల ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఇతరులకు హాని తలపెట్టే కార్యాలకు దూరంగా ఉంటారు.

**కన్య**
కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. ఆకస్మిక ధనలాభంతో రుణబాధలు తొలగిపోతాయి. సమాజంలో మంచిపేరు సంపాదిస్తారు. ఇతరులు మిమ్మల్ని ఆదర్శంగా తీసుకోవడానికి కృషిచేస్తారు. స్త్రీలు, బంధు, మిత్రులను కలుస్తారు.

**తుల**
మనస్సు చంచలంగా ఉంటుంది. బంధు, మిత్రులతో విరోధం ఏర్పడకుండా జాగ్రత్త పడటం మంచిది. అకాల భోజనం వల్ల అనారోగ్య బాధలను అనుభవిస్తారు. ఆకస్మిక కలహాలకు అవకాశం ఉంటుంది. చెడు సహవాసానికి దూరంగా ఉండటానికి ప్రయత్నించాలి.

**వృశ్చికం**
మిక్కిలి ధైర్య సాహసాలు కలిగి ఉంటారు. సూక్ష్మబుద్ధితో విజయాన్ని సాధిస్తారు. మీ పరాక్రమాన్ని ఇతరులు గుర్తిస్తారు. శతృబాధలు తొలగిపోతాయి. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు. ముఖ్యమైన వ్యక్తులను కలుస్తారు. ఆకస్మిక లాభాలు ఉంటాయి.

**ధనుస్సు**
అనుకోకుండా కుటుంబంలో కలహాలు ఏర్పడే అవకాశం ఉంది. అశుభవార్తలు వినాల్సి వస్తుంది. ఆకస్మిక ధననష్టం జరుగకుండా జాగ్రత్తపడటం మంచిది. మనస్తాపానికి గురవుతారు. ప్రయాణాల్లో అప్రమత్తత అవసరం. నూతనకార్యాలు వాయిదావేసుకోక తప్పదు.

**మకరం**
బంధు, మిత్ర విరోధం ఏర్పడకుండా జాగ్రత్త వహించడం మంచిది. మానసిక ఆందోళన అధికమవుతుంది. అనారోగ్య బాధలను అధిగమిస్తారు. అనవసర నిందలతో అపకీర్తి వస్తుంది. స్థిరమైన నిర్ణయాలు తీసుకోలేరు. నూతనకార్యాలకు ప్రణాళికలు వేస్తారు.

**కుంభం**
కోరుకునేది ఒకటైతే జరిగేది మరొకటవుతుంది. అనారోగ్య బాధలు స్వల్పంగా ఉన్నాయి. వేళ ప్రకారం భుజించడానికి ప్రాధాన్యమిస్తారు. చంచలంవల్ల కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. మనోనిగ్రహానికి ప్రయత్నించాలి. పిల్లలపట్ల ఏమాత్రం అశ్రద్ధ పనికిరాదు.

**మీనం**
మీ మంచి ప్రవర్తనను ఇతరులు ఆదర్శంగా తీసుకుంటారు. ప్రయత్న కార్యాలన్నింటిలో విజయాన్ని సాధిస్తారు. దైవదర్శనం చేసుకుంటారు. స్థిరాస్తులకు సంబంధించిన సమస్యలు పరిష్కరించుకుంటారు. కళలందు ఆసక్తి పెరుగుతుంది. నూతన వస్తు, వస్త్ర ఆభరణాలను పొందుతారు.

# లోకేశ్వరం ఆలయాల్లో చోరీకి యత్నం ఒకరిపై కేసు నమోదు



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 15 :**లోకేశ్వరం మండలం నగర్ గ్రామంలోని లక్ష్మీ నరసింహ స్వామి జగదాంబ ఆలయాల్లో చోరీకే ఎక్కించే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు శుక్రవారం ఎస్ఐ అశోక్ తెలిపారు. ఆయన వివరాలు ప్రకారం నగర గ్రామానికి చెందిన ఇళ్లకు గురువారం రాత్రి ఉండేది పగలగొట్టి చోరీకి యత్నం చేసినట్లు తెలిపారు. ఆలయ పూజారి రామానుజ స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈమధ్య దేవాలయాలలో పలు దొంగతనాలు జరుగుతున్నాయి వీటిని తొందరగా ఈ దొంగతనాలు తొందరగా ఆపాలని పోలీసులు గ్రామస్తులు తెలియజేయడం జరిగింది

మన ఆరోగ్యం బాగుండాలంటే రోజూ తినే ఆహారంలో ఎన్నో రకాల పోషకాలు ఉండాల్సిందే. ఆహారంలోని కార్బోహైడ్రేట్లు, కొవ్వులు శక్తినిచ్చినా.. మన శరీరంలోని అన్ని అవయవాలు సరిగా పనిచేయాలంటే విటమిన్లు, ప్రొటీన్లు, అమైనో ఆమ్లాల వంటి పోషకాలు కూడా అందాలి. వీటితోపాటు కొన్ని ఖనిజ లవణాలూ శరీరానికి అత్యవసరం. వాటిలోనూ స్థూల పోషకాలు, సూక్ష్మ పోషకాలు లేదా ట్రేస్ మినరల్స్ అని రెండు రకాలు. కాల్షియం, సోడియం, పొటాషియం, క్లోరిన్ (క్లోరైడ్), మెగ్నీషియం, ఫాస్పేట్ లు స్థూల పోషకాలు. శరీరంలో ఎముకలు, కండరాలు, గుండె, మెదడుల పనితీరు స్థూల పోషకాలపై ఆధారపడి ఉంటుంది. ఇక క్రోమియం, కాపర్, ఫ్లోరైడ్, అయోడిన్, ఐరన్, మాంగనీస్, మాలిబ్డినమ్, సెలీనియం, జింక్ లు సూక్ష్మ పోషకాలు లేదా ట్రేస్ మినరల్స్. ఇందులో క్రోమియం రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు సాధారణంగా ఉండేందుకు తోడ్పడుతుంది. మిగతా ట్రేస్ మినరల్స్ అన్నీ శరీరంలో హార్మోన్లు, ఎంజైముల తయారీకి అవసరం. మరి ఈ ఖనిజ లవణాలు ఏమిటి, వేటి నుంచి అవి లభిస్తాయి, లోపిస్తే వచ్చే సమస్యలేమిటి, ఎలాంటి జాగ్రత్తలు చేపట్టాలో తెలుసుకుందాం.. రోజూ అందాల్సిందే.. ఖనిజ లవణాలన్నీ తక్కువ స్థాయిలోనే అయినా శరీరానికి అత్యంత అవసరం.

# ఈ ఖనిజాలు అందితే ఆరోగ్యం సూపర్..




అంతేకాదు ఇవి రోజూ శరీరానికి అందాల్సిందే. లేకపోతే మనకు ఎన్నో రకాల అనారోగ్యాలు, వ్యాధులు కలుగుతాయి. సాధారణంగా ఈ ఖనిజ లవణాలన్నీ మనం తీసుకునే ఆహారం ద్వారానే లభిస్తాయి. పోషకాహారం తీసుకునేవారిలో ఖనిజ లవణాల లోపం ఏర్పడే అవకాశం తక్కువ. కాల్షియం, అయోడిన్, ఐరన్ ల లోపం మాత్రం ఎక్కువగా కనిపిస్తుంటుంది. అంతేగాకుండా ఎప్పుడూ ఒకే రకమైన ఆహారం తీసుకోవడం లేదా కొన్ని రకాల ఆహారానికి పూర్తిగా దూరంగా ఉండడం వల్ల కూడా ఖనిజ లవణాల లోపం ఏర్పడుతుంది. ఉదాహరణకు గుడ్లు, పాల పదార్థాలు, శాకాహారం మాత్రమే తీసుకునే వారిలో ఐరన్ లోపిస్తుంది. ఇక శిశువులకు ఖనిజ లవణాల అవసరం ఎక్కువ. ఎందుకంటే వారిలో పెరుగుదల వేగం ఎక్కువగా ఉంటుంది. ఖనిజ లవణాలేవైనా ఒక పరిమిత స్థాయికి మించి సప్లిమెంట్ల రూపంలో తీసుకుంటే అవి శరీరానికి విషంగా పరిణమించే ప్రమాదం ఉంటుంది. అందువల్ల వీటి లోపం ఏర్పడినవారు తప్పనిసరిగా వైద్యుల పర్యవేక్షణలో, వారు సూచించిన మోతాదుల్లోనే వినియోగించాలి.

స్థూల ఖనిజాలు

ప్రాణాధారం .. ఖనిజ లవణాలు శరీరానికి ప్రాణాధారం. ఇవి కణాల లోపలి నుంచి శరీరం మొత్తం మీద వివిధ ద్రవ పదార్థాల స్థితిని కాపాడుతాయి. ఈ ఖనిజ లవణాలతో తయారయే ఎలక్ట్రోలైట్లు నాడులు, కండరాల పనితీరును నియంత్రిస్తాయి. శరీరంలో ఆమ్లయుత-క్షారయుత పరిస్థితిని సమతుల్యం చేస్తాయి. ఒకవేళ ఖనిజ లవణాల లోపం ఏర్పడితే ఎలక్ట్రోలైట్లు తగ్గిపోయి.. శరీరంలో నీటి శాతం పడిపోతుంది. కండరాలు, నాడుల పనితీరు దెబ్బతింటుంది. ఇది చివరికి మరణానికి కూడా దారితీసే అవకాశం ఉంటుంది. ఈ ఖనిజ లవణాల లోపాన్ని రక్త, మూత్ర పరీక్షల ద్వారా గుర్తించవచ్చు. ఎముకలు, కండరాలకు కాల్షియం.. శరీరంలో ఎముకలు, దంతాలు ఏర్పడడానికి, ఎముకలు బలహీనం కాకుండా ఉండడానికి, విరిగిన ఎముకలు అతుక్కోవడానికి ఇది తోడ్పడుతుంది. గాయాలైనప్పుడు రక్తం గడ్డకట్టడానికి, కండరాల పనితీరు సరిగా ఉండడానికి కాల్షియం, గుండె సరిగా కొట్టుకోవడానికి, శరీరంలో చాలా రకాల ఎంజైములు సరిగా పనిచేయడానికి కూడా కాల్షియం అత్యవసరం. శరీరానికి తగిన మోతాదులో కాల్షియం అందకపోతే రక్తంలో కాల్షియం లోపిస్తుంది. దాంతో శరీరం ఎముకల నుంచి కాల్షియంను రక్తంలోకి తరలిస్తుంది. దీనినే 'హైపోకాల్సిమియా' అంటారు. దీంతో ఎముకలు బలహీన పడి 'ఆస్టియోపోరోసిస్' సమస్య తలెత్తుతుంది. చిన్నపాటి దెబ్బలు, ప్రమాదాలకే విరిగిపోతాయి. మనిషి శరీర బరువులో 1.5 నుంచి 2 శాతం దాకా కాల్షియం ఉంటుంది. కాల్షియం ఎక్కువగా పాలు, పాల పదార్థాలు, మాంసం, గుడ్లు వంటి పదార్థాల్లో లభిస్తుంది. సాధారణ వ్యక్తులకు రోజుకు 1,000 మిల్లీగ్రాములు, 50 ఏళ్లు పైబడిన వారికి 1,200 మిల్లీగ్రాముల కాల్షియం అవసరం. ఇది రోజుకు 2,500 మిల్లీగ్రాములకు మించి తీసుకుంటే శరీరానికి విషపూరితంగా మారుతుంది. శరీరంలో కాల్షియం స్థాయి ఎక్కువైతే 'హైపర్ కాల్సిమియా' సమస్య తలెత్తుతుంది. దానివల్ల అజీర్తి, విపరీతమైన దాహం, కడుపునొప్పి, ఆకలి మందగించడం, మూత్రం ఎక్కువగా రావడం, గందరగోళపడడం వంటి మానసిక సమస్యలు తలెత్తుతాయి. చివరికి కోమాలోకి వెళ్లి మరణం కూడా సంభవించే అవకాశం ఉంటుంది. కణాలకు, శరీర సమతుల్యతకు సోడియం .. నాడులు, కండరాలు సరిగా పనిచేయడానికి, శరీరంలో ద్రవాల సమతుల్యతకు సోడియం అత్యవసరం. రక్తంలోను, కణాల చుట్టూ ఉండే ద్రవం (ఫ్లూయిడ్)లోను సోడియం ఉంటుంది. ఇది గ్లూకోజ్, నీరు, అమైనో ఆమ్లాల రవాణాలో తోడ్పడుతుంది. సాధారణంగా సోడియం లోపం ఏర్పడడం అరుదు. శరీరం నుంచి ద్రవాలు విపరీతంగా వెళ్లిపోయే డీహైడ్రేషన్ (అతి మూత్రం, వాంతులు, విరేచనాలు, విపరీతంగా చెమట పట్టడం వంటివి), కిడ్నీలు దెబ్బతినడం, శరీరంపై తీవ్రంగా కాలిన గాయాలు కావడం వంటి పరిస్థితుల్లో శరీరంలో సోడియం లోపం ఏర్పడుతుంది. దీనివల్ల కండరాల వణుకు, బిగుసుకుపోవడం, గందరగోళం, స్పృహ తప్పిపోవడం వంటి ప్రమాదాలు ఏర్పడుతాయి. ఈ పరిస్థితి మరీ తీవ్రమైతే కోమాలోకి వెళ్లిపోతారు, మరణం కూడా సంభవించవచ్చు. ఎలక్ట్రోలైట్లు ఎక్కువగా ఉండే ద్రవాలను తీసుకోవడం ద్వారా, సోడియం ద్రవాన్ని నరాల ద్వారా ఎక్కించడం ద్వారా లోపాన్ని అధిగమించవచ్చు. అయితే సోడియం ఎక్కువగా తీసుకోవడం వల్ల చాలా సమస్యలు తలెత్తుతాయి. రక్తంలో ద్రవాల శాతం పెరిగి రక్తపోటుకు దారితీస్తుంది. గుండెపోటు, కడుపులో కేన్సర్, కిడ్నీ వ్యాధులు, కాలేయ సమస్యలు తలెత్తుతాయి. సోడియం ఖనిజానికి ప్రధానమైన వనరు ఉప్పు. మాంసం, వెన్న, ఆలివ్, మొక్కజొన్న, బంగాళదుంపల్లో కూడా ఇది లభిస్తుంది. సాధారణ వ్యక్తులకు రోజుకు 1,000 మిల్లీగ్రాముల సోడియం అవసరం. దీనిని రోజుకు 2,400 మిల్లీగ్రాములకు మించి తీసుకుంటే శరీరానికి విషపూరితంగా మారుతుంది. ప్రస్తుతం మారిన ఆహార అలవాట్ల కారణంగా శరీరానికి అందే సోడియం శాతం చాలా ఎక్కువగా ఉంటోంది. ముఖ్యంగా రెస్టారెంట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలోని ఆహార పదార్థాలు, బేకరీల్లోని జంక్ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్, ఇంట్లోనూ ఉప్పు అధికంగా వినియోగించడం వంటివాటి వల్ల అధికంగా సోడియం అందుతోంది. ఇది ఎన్నో సమస్యలకు దారితీస్తుంది. మెదడు, కండరాల ఆరోగ్యానికి పొటాషియం శరీరారానికి అత్యంత అవసరమైన పోషకాల్లో పొటాషియం ప్రధానమైనది. ముఖ్యంగా నాడులు, కండరాలు సక్రమంగా పనిచేయాలంటే శరీరానికి తగిన మోతాదులో పొటాషియం అందాల్సిందే. అంతేకాదు గుండె జబ్బుల నివారణ, రక్తపోటు నియంత్రణలోనూ ఇది కీలకం. ఎముకలు దృఢంగా ఉండడానికి, మూత్ర పిండాల్లో రాళ్లు ఏర్పడకుండా నిరోధించడానికి తోడ్పడుతుంది. శరీరంలో ఉండే పొటాషియంలో చాలా వరకు కణాల అంతర్భాగంలో ఉంటుంది. పొటాషియం స్థాయిలు బాగా పెరిగినా.. బాగా తగ్గినా కూడా ఇబ్బందే. దీనివల్ల గుండెపోటు వచ్చే ప్రమాదమూ ఉంటుంది. పొటాషియం లోపం వల్ల కండరాలు బలహీనమైపోతాయి. అది తీవ్రమైతే పక్షవాతం వచ్చే ప్రమాదం ఉంటుంది. హైపర్ థైరాయిడిజం సమస్య తలెత్తుతుంది. పాలు, అరటిపండ్లు, టామాటా, నారింజ, పుచ్చకాయ, బంగాళదుంప, చిలగడదుంప, పాలకూర, ఆకుపచ్చని కూరగాయలు, బఠాణీ, చిక్కుడు వంటి గింజలు, ఓఆర్ఎస్ పౌడర్ వంటి ఎలక్ట్రోలైట్ ద్రవాల్లో పొటాషియం ఎక్కువగా లభిస్తుంది. ఇది సాధారణ వ్యక్తులకు రోజుకు 3.5 గ్రాముల వరకు అవసరం. చిన్న పిల్లలు, గర్భిణులకు మరింత ఎక్కువగా అంటే 4.7 గ్రాముల వరకు అందాలి. అయితే దీర్ఘకాలం పాటు పొటాషియం ఎక్కువ మోతాదులో అందడం వల్ల గుండెకు చేటు కలుగుతుంది. రక్త పరీక్షల ద్వారా శరీరంలో పొటాషియం స్థాయిలను తెలుసుకోవచ్చు. బీడీలు, సిగరెట్లు, ఖైనీల వంటి పొగాకు ఉత్పత్తులు, ఆల్కాహాల్ కారణంగా.. సరైన పోషకాహారం తీసుకోకపోవడం, కొన్ని రకాల మందుల వినియోగం వల్ల శరీరంలో పొటాషియం లోపం ఏర్పడుతుంది. దీనిని హైపోకాలేమియా అంటారు. లోపం ఉన్నవారు ఆహారంలో మార్పులు, సప్లిమెంట్ల ద్వారా తీసుకోవచ్చు. ఇక మూత్ర పిండాలు దెబ్బతినడం, కొన్ని రకాల మందులు, అధికంగా పొటాషియం ఉండే ఆహారం తీసుకోవడం వంటి కారణాల వల్ల శరీరంలో పొటాషియం స్థాయి పరిమితికి మించి పెరుగుతుంది. దీనివల్ల కండరాల బలహీనత, గుండె కొట్టుకునే వేగంలో మార్పులు, చివరికి గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంటుంది. రక్తపోటు నియంత్రణకు క్లోరిన్ (క్లోరైడ్) : శరీరంలో ద్రవాల స్థితిని సమతూకంగా ఉంచేందుకు క్లోరైడ్ అత్యవసరం. అంతేగాకుండా కండరాల పనితీరుకు, రక్త పోటును నియంత్రణలో ఉంచడానికి ఇది తోడ్పడుతుంది. అయితే సాధారణంగా క్లోరైడ్ లోపం ఏర్పడడం చాలా అరుదు. ఎందుకంటే మనం నిత్యం ఉపయోగించే అన్ని రకాల ఆహార పదార్థాల్లోనూ ఉప్పును వినియోగిస్తాం. దాని నుంచి తగిన మోతాదులో క్లోరైడ్ అందుతుంది. క్లోరైడ్ కు ప్రధాన వనరు మనం సాధారణంగా వినియోగించే ఉప్పు. దీంతోపాటు వెన్న, ఆలివ్, మొక్కజొన్న బ్రెడ్, ఆలూ చిప్స్ వంటి ప్రాసెస్డ్ ఆహారం, మాంసంలోనూ లభిస్తుంది. సాధారణ వ్యక్తులకు రోజుకు ఒక గ్రాము (1000 మిల్లీగ్రాముల) క్లోరైడ్ అవసరం. క్లోరిన్ స్వతహాగా విషపూరితమైన పదార్థం. అది పరిమితికి మించితే ప్రమాదకరంగా మారుతుంది. అయితే ఆహారం ద్వారా అధికంగా అందే క్లోరిన్ ను శరీరం ఎప్పటికప్పుడు విసర్జిస్తూ ఉంటుంది.

ఎదుగుదలకు తోడ్పడే మెగ్నీషియం .. శరీరంలో ఎముకలు, దంతాల నిర్మాణానికి.. నాడులు, కండరాల పనితీరు సరిగా ఉండడానికి మెగ్నీషియం అత్యవసరం. ముఖ్యంగా శరీరంలో వివిధ అవయవాలు విడుదల చేసే ఎంజైములు క్రియాశీలం కావడంలో ఇది కీలకపాత్ర పోషిస్తుంది.






# తరచూ అలెర్జీ సమస్యలు... ఎందుకని?

ఈ రోజుల్లో ఎక్కడ చూసినా... అలెర్జీ అన్న పదం వినిపిస్తూనే ఉంటుంది. మన చుట్టూ ఉన్న వారిలో చాలా మందిలో ఈ సమస్య కనిపిస్తుంది. తుమ్ములు, దగ్గు, ముక్కు కారటం, దురదలు ఇలా అలెర్జీ వలన కనిపించే లక్షణాలు, సమస్యలు చాలా మందికి అనుభవమే. ప్రపంచ వ్యాప్తంగా 10 నుంచి 30 శాతం మంది వరకు అలెర్జీ బాధితులే. ఆధునిక కాలంలో బాగా విస్తరించిపోయిన ఈ సమస్య గురించి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

అలెర్జీ అంటే ఏంటి...? ఆహారం, పుప్పొడి రేణువులు, దుమ్ములోని పురుగులు (డస్ట్ మైట్స్), మందులు, ఇలా ఎన్నో వాటి వల్ల ఈ సమస్య వస్తుంటుంది. రోగ నిరోధక వ్యవస్థ అన్నది మన శరీరంలో అతి క్లిష్టమైన వ్యవస్థ. వైరస్, బ్యాక్టీరియా, టాక్సిన్ల (ఫారిన్ సబ్ స్టాన్స్/ఫారిన్ ఇన్వేడర్స్) నుంచి మన శరీరాన్ని కాపాడుతూ ఉండే వ్యవస్థ. అలెర్జీ కారకాలు మన శరీరంలోకి చొరబడడం ఆలస్యం వీటిని హానికారకాలుగా గుర్తించిన ఆ క్షణమే రోగ నిరోధక వ్యవస్థ వాటిపై దాడి మొదలు పెడతుంది. ఉదాహరణకు ఓ పుప్పొడి రేణువు (అలెర్జీ కారకం) మన శరీరంలోకి ప్రవేశించిందనుకోండి. అప్పుడు రోగ నిరోధక వ్యవస్థ ఆ పుప్పొడి ఎక్కడ ఉందో గుర్తిస్తుంది. దానిపై పోరాడేందుకు యాంటీబాడీలను ఉత్పత్తి చేస్తుంది. ఈ యాంటీ బాడీలనే ఇమ్యునోగ్లోబులిన్లు (వీటిలోనూ ఐజీఈ, ఐజీజీ, ఐజీఎం, ఐజీఏ రకాలున్నాయి) అంటారు. ఈ యాంటీబాడీలు కణాల్లోకి ప్రయాణం చేసి పుప్పొడిపై దాడికి గాను రసాయనాలను విడుదల చేస్తాయి. ఇవే అలెర్జీ రియాక్షన్ కు కారణం అవుతాయి. ఈ రియాక్షన్ ముక్కు, ముక్కు నాసికా కుహరములలోను, గొంతు, ఊపిరితిత్తులు, చెవులు, కడుపు, చర్మంలోపల లక్షణాలకు దారితీస్తుంది. కొన్ని పదార్థాలే ఎందుకు అలెర్జీకి దారితీస్తాయి, వేరేవి ఎందుకు కారణం కావన్న దానికి ఇంత వరకు కచ్చితమైన కారణాలు నిర్ధారణ కాలేదు. అలాగే, కొందరు అలెర్జీకి లోనైతే, అవే కారకాలు మరికొందరిలో అలెర్జీకి దారితీయకపోవడం వెనుకనున్న కారణాలను కూడా పరిశోధనలు ఇతమిద్ధంగా తేల్చలేదు.



అలెర్జిక్ రైనైటిస్ (ముక్కు కారటం), అలెర్జిక్ కంజెంక్టివైటిస్ (కంటి దురదలు, అలెర్జీలు), అలెర్జిక్ ఆస్తమా, యుర్టికేరియా (హైవ్స్), ఫుడ్ అలెర్జీలు. ఇవి అతి సాధారణంగా, ఎక్కువగా కనిపించే అలెర్జీలు. అలెర్జీ కారకాలను గాలి ద్వారా పీల్చవచ్చు. ఆహారం ద్వారా కడుపులోకి తీసుకోవచ్చు. మందులు లేదా పురుగు కాటు ద్వారా చర్మం ద్వారా శరీరంలోకి ప్రవేశించొచ్చు. ఏ మార్గం ద్వారా శరీరంలోకి ప్రవేశించాయన్నదాన్ని బట్టి అలెర్జీ లక్షణాలు కనిపిస్తాయి. ఉదాహరణకు ఆహారంలో అలర్జీ కారకాలుంటే దాన్ని తీసుకున్నప్పుడు విడుదలయ్యే మీడియేటర్స్ చర్మంపై దద్దుర్లకు కారణమవుతాయి. అలెర్జిక్ రైనైటిస్ : అలెర్జిక్ వ్యాధుల్లో ఎక్కువగా కనిపించే సమస్య ఇది. కాలానుగుణంగా లేదా ఎప్పుడూ ఉండొచ్చు. దీన్ని హేఫీవర్ అని కూడా అంటుంటారు. అదే పనిగా తుమ్ములు, ముక్కు కారటం, ముక్కులు మూసుకుపోవడం, ముక్కులో, కళ్లల్లో, నోటి పై భాగంలో దురద ఉంటుంది. ఈ సమస్య ఎప్పుడూ వేధిస్తుంటే ఇంట్లో ఉండే డస్ట్ మైట్స్, పెంపుడు జంతువులు, బూజు కారణం కావొచ్చు. ప్రధానంగా గాలిలో చేరిన అలెర్జీ కారకాలు శ్వాస తీసుకునే సమయంలో ముక్కుల్లో చేరడం వల్ల ఈ సమస్య నిరంతరం వేధిస్తుంటుంది. అలెర్జీ కారకాలు ముక్కులోపలికి చేరిన తర్వాత కణజాలం వాపునకు గురవుతుంది. ఈ అలెర్జీకి కళ్లు, చెవులు, సైనస్ తోనూ సంబంధం ఉంటుంది. యుర్టికేరియా (దద్దుర్లు) : చర్మంపై ఎర్రటి దద్దుర్లు కనిపిస్తాయి. పెద్దగా లేదా చిన్నగా ఉండొచ్చు. దురద ఉంటుంది. కొన్ని రకాల ఆహార పదార్థాలు, మందుల వల్ల ఈ సమస్య ఏర్పడుతుంది. చిన్నారుల్లో వైరల్ ఇన్ఫెక్షన్ వల్ల కూడా రావచ్చు. అలెర్జిక్ కంజెంక్టివైటిస్ : అలెర్జీ కారకాలకు కళ్లు స్పందించినప్పుడు ఏర్పడే లక్షణాలు కళ్లు ఎర్రబారడం, దురద, వాపు. నీరు కారడం, కనుగుడ్డు చుట్టుపక్కల, కను రెప్పల లోపలి వైపు భాగంలో వాపు, మంట వుంటాయి. ఆస్తమా : ఆస్తమా అన్నది దీర్ఘకాలిక, ఎడతెగని ఊపిరితిత్తుల సమస్య. దగ్గు, ఛాతీ బిగపట్టినట్టు ఉండడం, శ్వాస సరిగా తీసుకోలేకపోవడం, పిల్లికూతలు తదితర లక్షణాలు కనిపిస్తాయి.

ఆస్తమా లక్షణాల్లో శ్వాస నాళా ల్లో వాపు వచ్చి అవి కుచించుకుపోతా యి. దాంతో శ్వాస కష్టంగా అనిపిస్తుంది. ఆస్తమా సమస్య ఉన్న 78 శాతం మందిలో అలెర్జిక్ రైనైటిస్ కూడా ఉంటుంది. ఈ రెండింటికీ ఒకదానితో ఒకటి సంబంధం ఉంది. ఎక్కువ మందిలో అలెర్జిక్ రైనైటిస్ తోనే మొదలై ఆస్తమాగా మారుతుంది. ఆస్తమా ఉన్న వారికి శ్వాసకోస ఇన్ఫెక్షన్లు వస్తే పరిస్థితి మరింత తీవ్రతరం అవుతుంది.

ఫుడ్ అలెర్జీ : ఫుడ్ అలెర్జీ ఉన్న వారికి కొన్ని రకాల ఆహార పదార్థాలు సరిపడవు. దీంతో ఆ పదార్థాలు తీసుకున్నప్పుడు అందులో ఉండే అలెర్జీ కారకాలపై పోరాడేందుకు రోగ నిరోధక వ్యవస్థ స్పందిస్తుంది. ఆవు పాలు, గుడ్లు, వేరు శనగ, గోధుమ, సోయా, చేపలు, షెల్ ఫిష్, నట్స్ లో ఉండే కాంపోనెంట్స్ వల్ల ఫుడ్ అలెర్జీలు వచ్చే అవకాశం ఉంది. యాంటీబయోటిక్స్ (పెన్సిలిన్), యాస్పిరిన్, ఐబుప్రోఫెన్ తరహా యాంటీ ఇన్ఫ్లమ్మేటరీ ఔషధాల వల్ల కూడా అలెర్జిక్ రియాక్షన్లు వచ్చే ప్రమాదం ఉంది.

సైనసైటిస్ :నాసికా కుహరములలో (ముక్కకు అనుసంధానంగా ముక్కు పక్క న కంటి కింద భాగంలో ఉండేవి) వాపునే సైనసైటిస్ అంటారు. సైనసైటిస్ సమస్యలో ఇలా వాపు కారణంగా రంధ్రాలు మూసుకుపోతాయి. అవి ఫ్లూయిడ్ తో పూడుకుపోతాయి. అప్పుడు క్రిములు వృద్ధి చెంది ఇన్ఫెక్షన్ కు దారితీస్తాయి. తలనొప్పి, ముక్కు భాగంలో నొప్పి, ముక్కు కారడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

తీవ్రమైన అలెర్జిక్ రియాక్షన్స్ : అనాఫిలాక్సిస్ అనేది తీవ్రమైన ప్రాణాంతక అలెర్జిక్ రియాక్షన్. ఆహార పదార్థాలు, పురుగులు కుట్టడం, మందుల వల్ల ఈ రియాక్షన్ రావచ్చు. ఒకే సమయంలో ఒకటికి మించిన ప్రాంతాల్లో ఈ రియాక్షన్ వచ్చే అవకాశాలూ ఉన్నాయి. వేడిగా ఉండడం, ఎర్రబారడం, ఎర్రగా ర్యాష్ ఉండి దురద పెట్టడం, శ్వాస సమస్య, గొంతు పట్టేసినట్టు ఉండడం, ఆందోళన, వాంతులు, డయేరియా, తిమ్మిర్లు వంటివి కనిపిస్తాయి. కొందరిలో రక్తపోటు పడిపోయి షాక్ కు లోను కావచ్చు. ఈ రియాక్షన్ కు వెంటనే చికిత్స ఇప్పించాలి. లేకుంటే ప్రాణాంతకం అవుతుంది.

అలెర్జీలు కనిపిస్తే ఏం చేయాలి...? అలెర్జీ సమస్యలు కనిపిస్తే ఇమ్యునాలజిస్ట్ లేదా ఎండీని సంప్రదించాలి. కుటుంబ ఆరోగ్య చరిత్ర, శారీరక పరిశీలన, చర్మ పరీక్ష, రక్త పరీక్షల ద్వారా వైద్యులు అలెర్జీ కారకాలను గుర్తిస్తారు. ఆ తర్వాత దాన్ని కంట్రోల్ చేసేందుకు ట్రీట్ మెంట్ కు ప్లాన్ చేస్తారు. ఇంజెక్షన్లు, టాబ్లెట్లు సూచించవచ్చు. యాంటీ హిస్టామిన్స్, నాసల్ యాంటీ హిస్టామిన్స్, నాసల్ కార్టికోస్టెరాయిడ్ డ్రాప్స్, ఆస్తమాలో ఇన్ హేలర్స్, ఓరల్ స్టెరాయిడ్స్ ఇలా మందులు సూచిస్తారు. ఇవి కూడా దీర్ఘకాలం పాటు వాడాల్సి ఉంటుంది. దాదాపు చాలా రకాల అలెర్జీలకి శాశ్వత నిర్మూలన లేదు. వాటిని అదుపు చేయడం వరకే చికిత్స. అలెర్జీలకు సమర్థవంతమైన చికిత్స కోసం ప్రపంచవ్యాప్తంగా ఎన్నో పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయి. కానీ, ఇంతవరకూ వాటిని పూర్తిగా నిర్మూలించే సమర్థవంతమైన చికిత్సలు సాధ్యం కాలేదు. పిల్లల్లో ఆహారం, మందుల పరంగా ఉన్న అలెర్జీలు తర్వాత కాలంలో వాటంతట అవే కనుమరుగు అయ్యే అవకాశం ఉంటుంది.

ఎవరికి రిస్క్ : అలెర్జీలు ఏ వయసులోనయినా రావచ్చు. ఆహార పరమైన అలెర్జీలు మాత్రం చిన్న వయసులోనే మొదలవుతాయి. కుటుంబ చరిత్ర, జెనెటిక్స్ ప్రధాన పాత్ర పోషిస్తాయి. తల్లిదండ్రులకు అలెర్జీలు ఉంటే పిల్లలకూ అవి రావడానికి ఎక్కువ అవకాశాలుంటాయి. సహజంగా జన్మించడం కాకుండా, సిజేరియన్ ద్వారా పుట్టిన పిల్లలకు అలెర్జీల రిస్క్ ఎక్కువగా ఉంటుంది. నివారణ : పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాలి. ఇది ఈ రోజు దాదాపుగా అసాధ్యం. ఇంట్లో ఉండే డస్ట్ మైట్స్ వల్ల అలెర్జీలు వస్తుంటే తేమ తక్కువ ఉండేలా చూసుకోవడంతోపాటు వారానికోసారి బెడ్ షీట్స్, పిల్లో కవర్స్, బ్లాంకెట్లను వేడినీటితో వాష్ చేయాలి. ఇంట్లో పెంపుడు జంతువుల కారణంగా అలెర్జీలు వస్తుంటే వాటిని ఇంట్లో లేకుండా చూసుకోవాలి. అలాగే, ఇంట్లో పీల్చే వాయువును స్వచ్ఛంగా మార్చేందుకు ఎయిర్ ప్యూరిఫయర్లు మార్కెట్లో ఉన్నాయి.